
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 20, జూలై 2025 16 పేజీలు


8వ పేజీలో..

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 50 శాతం పూర్తి చేయాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

కట్టంగూర్, జూలై 19, ప్రభాతవార్త
కట్టంగూర్ మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ బుధవారం నాటికి 50 శాతం పూర్తి కావాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను

# ఆదరణకు నోచని డిగ్రీ కోర్సులు




## మూడు విడతల కౌన్సిలింగ్ పూర్తి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు పెరుగుతుంది. కొత్త టెక్నికల్ కోర్సులు ప్రవేశపెడుతున్నారు. విద్యార్థుల శ్రద్ధకు తగినట్లుగా సాంకేతిక కోర్సులు, వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టి నిర్వహిస్తుండడంతో ఆదరణ పెరుగుతుంది. సదరు కోర్సులు పూర్తి చేయగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. దీంతో సాంకేతిక, వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. మంచి ఫలితాలను సాధిస్తున్నారు. రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుండడంతో అందుకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక కోర్సుల్లో చేరుతూ అందవచ్చిన అవకాశాలను వినియోగించుకొని కోర్సులు పూర్తిచేసి జీవితంలో స్థిరపడుతున్నారు.




- నేటికీ 25శాతం కూడా భర్తీ కాని సీట్లు
- నాల్గవ విడత కౌన్సిలింగ్ నిర్వహణకు చర్యలు
- టెక్నికల్ కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్న విద్యార్థులు
- ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల చెల్లింపునకు డిమాండ్
- మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో 7 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు

2 లో..



2 లో..

# కదులుతున్న.. డొంకలు

- అక్రమార్కులకు బిగుస్తున్న ఉచ్చులు
- మిల్లర్లు.. సెంటర్లు ఇంచార్జీలు కుమ్మక్కు..
- సివిల్ సప్లై శాఖలో కీలక చక్రం తిప్పిన ఔట్ సోర్సింగ్ సిబ్బంది
- తొవ్విన కొద్ది వెలుగులోకి వస్తున్న అక్రమాలు
- సమగ్ర విచారణకు ఆదేశించిన కలెక్టర్, అదనపు కలెక్టర్లు
- విచారణలో కీలక మలుపులు తిరుగుతున్న ధాన్యం గోల్'మాల్' వ్యవహారం
- తలలు పట్టుకుంటున్న సంబంధిత శాఖల అధికారులు
- గోల్'మాల్' వెనుక అధికారుల ప్రమేయంపై ఉన్నతాధికారుల ఆరా..

**ప్రభాతవార్త - భువనగిరి : ధాన్యం కొను'గోల్' వ్యవహారంలో కళ్లు బైర్లు కమ్మే అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేకపోయినా తెచ్చినట్లు రికార్డులు సృష్టించడంతో పాటు తూకాలు వేసి మిల్లుల్లో దిగుమతి అయినట్లు ట్రక్ షీట్లు సృష్టించి రూ.లక్షల ప్రజా ధనాన్ని దారి మళ్లించిన సంఘటన అటు సహకార శాఖ, ఇటు సివిల్ సప్లై శాఖలను కుదిపేస్తుంది.**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరుగాళం చెమటోర్చి పండించిన ధాన్యంను సకాలంలో కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల సారథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయడంతో సాఫీగా ధాన్యం కొనుగోళ్ల యాసింగి సీజన్ ముగిసింది. ఇదిలా ఉంటే నిరంతరం జిల్లా కలెక్టర్

## ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా చేయాలి

**ఎస్పీ శరత్ చంద్ర పవార్**



8వ పేజీలో..

## రూ. 20 కోట్లతో యాదగిరిగుట్టపై పవర్ ప్లాంట్ ఏర్పాటు

**త్వరలో మాసపత్రిక ప్రారంభం భవిష్యత్తులో టీవీ ఛానల్ ఏర్పాటు**

- రూ. 3.6 కోట్లతో సర్కిళ్ల వద్ద విగ్రహాల ఏర్పాటు
- రూ. 5వేల గరుడ టికెట్లు ప్రారంభం
- 50 మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు
- భక్తులకు టీటీడీ తరహాలో మెరుగైన సౌకర్యాలు, వసతుల ఏర్పాట్లు
- మీడియా సమావేశంలో ఆలయ ఈవో,కమిషనర్ వెంకట్రావు వెల్లడి



2 లో..

# ఆదరణకు నోచని డిగ్రీ కోర్సులు

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు సైతం పట్టణాలు, నగరాలకు వెళ్లి సాంకేతిక కోర్సుల్లో చేరుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందుతున్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేయగానే టెక్నికల్ కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలోనే డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు అంతగా ఆసక్తి చూపటం లేదు. దీంతో డిగ్రీ కాలేజీలు మూత వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులు కొంతమేరకు చేరుతున్నప్పటికీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మాత్రం చేరుతున్న విద్యార్థుల సంఖ్య అంతంత మాత్రంగానే ఉంది. విద్యార్థుల ఆసక్తికి తగిన విధంగా టెక్నికల్ కోర్సులు కూడా డిగ్రీ స్థాయిలో ప్రవేశపెడితే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది. కానీ ఉన్నత విద్యాశాఖ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం లేదు. 202526 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ కాలేజీల్లో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు సంబంధించి దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) నోటిఫికేషన్ మే నెల మూడవ తేదీన ప్రభుత్వం ప్రకటించింది. అదే నెల 10వ తేదీ నుంచి విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. మూడు విడతల్లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు జూన్ 25వ తేదీన మూడో విడత సీట్ల కేటాయింపుతో ప్రక్రియ ముగిసింది. మూడు విడతల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 25!! కూడా సీట్లు భర్తీ కాలేదు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. 4 అటానమస్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటితోపాటు ఎయిడెడ్, బీసీ సంక్షేమ, ప్రైవేటు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ప్రైవేటు కాలేజీల్లో ప్రవేశాలు కొంత మెరుగ్గానే ఉన్నప్పటికీ ప్రభుత్వ తిరిగే కాలేజీల్లో మాత్రం 15 నుంచి 25!! వరకు మాత్రమే సీట్లు భర్తీ అయ్యాయి. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరుతున్నారు. కౌన్సెలింగ్ కూడా పూర్తి చేశారు. ఒకవేళ ఇంజనీరింగ్ కోర్సుల్లో సీట్లు రాని విద్యార్థులు డిగ్రీలో చేరే అవకాశము లేకపోలేదు. డిగ్రీలో చేరేందుకు నాలుగో విడత దోస్త్ కౌన్సిలింగ్ నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఉన్న సీట్లు భర్తీ చేయాలంటే మరోసారి కౌన్సిలింగ్ నిర్వహించక తప్పదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ, రామన్నపేట, నకిరేకల్, హుజూర్నగర్, హాలియా, చండూరు, ఆలేరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఆయా కాలేజీల్లో మొత్తం 2240 సీట్లు ఉండగా ఇప్పటివరకు 441 సీట్లు భర్తీ అయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇంకా రెండు వేల వరకు సీట్లు భర్తీ కావలసి ఉంది. అడ్మిషన్ల ప్రక్రియ గడువు మరింత పెంచక తప్పదు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కూడా డిగ్రీ కాలేజీలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వము విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుండడంతో సంక్షేమ శాఖల డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖ ల ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తున్నారు. అన్ని సౌకర్యాలు విద్యార్థులకు కల్పిస్తున్న నేపద్యంలో సదరు కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు ముందుకు వస్తున్నారు. వీటితోపాటు ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో కూడా విద్యార్థుల ఆసక్తికి తగిన విధంగా కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నారు. వృత్తి విద్యా కోర్సులను కూడా ప్రవేశపెట్టి నిర్వహిస్తుండడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందేందుకు వృత్తి విద్య కోర్సుల్లో విద్యార్థులు చేరుతున్నారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ కాలేజీలకు విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారు. కానీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో మాత్రం ముందుకు వచ్చి చేరకపోవడంతో విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. కరపత్రాలతో పాటు ఇంటింటికి వెళ్లి విద్యార్థుల వివరాలను సేకరించి డిగ్రీలో చేరాల్సిందిగా కోరుతున్నారు. అదేవిధంగా ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు కూడా ఇంటర్మీడియట్ ఫలితాలను ప్రకటించగానే ప్రచారం చేపట్టారు. తమ కాలేజీల్లో చేరాలని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను కాలేజీల్లో చేర్పించాలని కోరారు. ఇంటర్మీడియట్ పూర్తి కాగానే ఇంజనీరింగ్, ఎంబిబిఎస్, అగ్రికల్చర్, బీఫార్మసీ తదితర కోర్సుల్లో విద్యార్థులు చేరుతుండడంతో డిగ్రీ కాలేజీల్లో చేరే వారి సంఖ్య మరింత తగ్గుతుంది. ఏ విధంగా డిగ్రీ సీట్లను భర్తీ చేయాలో అధికారులు ఆలోచనలో పడ్డారు. సీట్లు నిండక పోతే ప్రభుత్వ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది. ఇది ఇలా ఉండగా గత మూడు సంవత్సరాలుగా డిగ్రీ కాలేజీల్లో చదువుకున్న విద్యార్థులతో పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వము విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పరీక్షల ఫలితాలు ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్లను తీసుకోవాలంటే యాజమాన్యాలు ఇవ్వడం లేదు. ఫీజు రియంబర్స్మెంట్ పైకం చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామనడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోట్ల రూపాయల్లో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నట్లు కళాశాలల యాజమాన్యాలు పేర్కొన్నాయి. సర్టిఫికెట్లు అత్యవసరం కావడంతో కొందరు విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధించి పైకం చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్తున్నారు. ప్రభుత్వము ఈ విషయంలో నిరక్ష ్యం చేస్తుందని విద్యార్థి సంఘాల నాయకులు, కళాశాలల యాజమాన్యాలు ఆరోపిస్తు న్నాయి. పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనలు కూడా చేపట్టారు. అయినప్పటికీ ప్రభుత్వము స్పందించలేదు. ఇప్పటికైనా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

# కదులుతున్న డొంకలు..

(మొదటి పేజీ తరువాయి..)

నిఘా పెట్టి ఎక్కడా ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టినా జిల్లాలో కొంత మంది మిల్లర్లు, సహకార శాఖ సిబ్బంది కుమ్మక్కై రూ.లక్షల విలువచేసే ధాన్యంను అదనపు బస్తాలుగా సృష్టించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టించిన సంఘటన ఇటీవల ప్రభాతవార్త వెలుగులోకి తీసుకువచ్చింది. జిల్లాలోని వలిగొండ మండలం సంగెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో అక్కడి నిర్వాహకులు రూ.లక్షల విలువచేసే ధాన్యంను తూకం వేయకున్నా వేసినట్లు రికార్డులు సృష్టించి వాటాల వారీగా రూ.లక్షలను తమతమ ఖాతాల్లోకి దారి మళ్లించిన వ్యవహారాలను శుక్రవారం వార్త తెలుగు జాతీయ దినపత్రిక ప్రత్యేక కథనంతో వెలుగులోకి వచ్చింది. ఇదే విషయంపై ఆ గ్రామస్తులు నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో సమగ్ర విచారణకు జిల్లా కలెక్టర్, అదనపు రెవిన్యూ కలెక్టర్లు ఆదేశించారు. విచారణ అధికారులు అయిన జిల్లా సివిల్ సప్లై మేనేజర్, జిల్లా సహకార అధికారులు శనివారం వలిగొండ మండలంలో క్షేత్ర స్థాయి విచారణ చేపట్టారు. ఇక్కడ అధికారులకు ఆశ్చర్యకరమైన మరో సంఘటన ఎదురైంది. సంగెం గ్రామంలో ట్రక్ షీట్ నెం. 17112లో 912 బస్తాల ధాన్యం వాస్తవంగా పండించిన ధాన్యంను తూకం వేసి మిల్లులకు పంపిస్తే మరో రెండు రోజుల వ్యవధిలో ట్రక్ షీట్ నెం. 17122లో మొదట వ్రాసిన రైతుల్లో ఒక రైతు పేరు నమోదు చేస్తూ ఒకే రైతు పేరు రెండు పర్యాయాలు అదే ట్రక్ షీట్‌లో నమోదు చేస్తూ మరో 912 బస్తాలు తూకం వేసినట్లు రైస్ మిల్లుకు పంపించి రికార్డులు సృష్టించిన సంఘటన అధికారులకు అందడంతో కంగుతిన్నారు. లోతైన విచారణ జరిపితే తప్పా మరిన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదని భావించిన సివిల్ సప్లై శాఖ జిల్లా మేనేజర్ వాస్తవ సంఘటన వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని వలిగొండ, బీబీనగర్ మండలాలతో పాటు మరికొన్ని మండలాల్లో ధాన్యం కొనుగోళ్లు నిర్వహించిన సెంటర్ ఇంచార్జీలు, మిల్లర్లు ఇరువురు కుమ్మక్కై కొనుగోలు కేంద్రాలకు ధాన్యం బస్తాలు తేకపోయినా తెచ్చినట్లు రికార్డులు సృష్టించడంతో పాటు ఏకంగా తూకం వేసి మిల్లుల్లో దిగుమతి అయినట్లు కాకి లెక్కలు సృష్టించి రూ.లక్షల ప్రభుత్వ సొమ్మును మింగారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ధాన్యం కొనుగోల్‌మాల్ వ్యవహారం వెనుక సివిల్ సప్లై శాఖలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఒక్కరు కీలక చక్రం తిప్పినట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. దీని వెనుక ఆ శాఖా అధికారుల హస్తం ఏమైనా ఉందా అన్న అంశంపై జిల్లా ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

### విజిలెన్స్ శాఖకు పిర్యాదు..

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తేకపోయినా తెచ్చినట్లు రికార్డులు సృష్టించి ప్రభుత్వ సొమ్ము మింగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా పరిధిలోని కొంత మంది నేరుగా రాష్ట్ర విజిలెన్స్ శాఖకు ఫిర్యాదులు చేశారు. వాస్తవంగా బినామీ రైతులను సృష్టించి బోగస్ ధాన్యం కొనుగోళ్ల పేరిట ధాన్యంను దిగుమతి చేసుకున్న వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపిస్తే భారీ కుంభకోణం వెలుగులోకి రానుందని రాష్ట్ర విజిలెన్స్ శాఖకు చేసిన ఫిర్యాలు పేర్కొన్నారు.

### యాదాద్రి జిల్లాలో యాసంగిలో సీజన్‌లో

### కొనుగోళు చేసిన ధాన్యం..

యాదాద్రి భువనగిరి జిల్లాలో 124 ఐకెపి, 237 పిఎసిఎస్, 14 ఎఫ్‌పిఓ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా 42,256 మంది రైతుల నుంచి 3,74,706 మెట్రిక్ టన్నుల ధాన్యంను ఖరీదు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడౌతున్నాయి. ఇందుకు గాను ప్రభుత్వం నుంచి రూ.865,29,33,720ల సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

### రైతుల వారీగా విచారణ జరిపిస్తే భారీ అక్రమాల గుట్టు రట్టు..

ధాన్యం కొనుగోలు కేంద్రాల వారీగా సంబంధిత గ్రామాల్లో రైతు వారి వివరాలను ప్రజల సమక్షంలో వెల్లడిస్తే బోగస్ రైతుల గుట్టు రట్టు అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇందుకు జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి అక్రమార్కులపై కొరఢా ఝుళిపించాలని అన్నదాతల నుంచి డిమాండ్ వ్యక్తమౌతున్నాయి. జిల్లా కలెక్టర్ కన్నెర్ర జేసి విచారణ జరిపిస్తే ఎక్కడా తమ బాగోతాలు వెలుగులోకి వస్తాయోనని అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్లుగా ఉంది.

# రూ. 20 కోట్లతో యాదగిరిగుట్టపై పవర్ ప్లాంట్ ఏర్పాటు

**యాదగిరిగుట్ట జూలై 19 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రంలో టీటీడీ తరహాలో ఏర్పాట్లు చేస్తూ భక్తులకు మెరుగైన సదుపాయాలు, వసతుల ఏర్పాట్లు చేసేందుకు కృషి చేయనున్నట్లు, పలు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈ వో, కమిషనర్ వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో పలు అంశాలను వెల్లడించారు. ప్రతి సంవత్సరం సుమారు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయల విద్యుత్ బిల్లును చెల్లిస్తుండగా విద్యుత్తు అంతరాయం కూడా కలుగుతుందని వాటి నివారణకు గ్రీన్ ఎనర్జీ డెవలప్మెంట్ కాన్సెప్ట్ లో నాలుగు మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ,నాలుగు మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు దీంతో 10 సెకండ్లలో తిరిగి కరెంటు వచ్చే సదుపాయం ఉంటుందని ఈవో వివరించారు. సాంప్రదాయ ఇందన వనరుల శాఖ టీఎస్ రెడ్ కో కంపెనీని సంప్రదించినట్లు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా విద్యుత్తు సరఫరా ఏర్పాట్లు యాదగిరిగుట్టలో ఉండనున్నట్లు ఇప్పటికే డిపిఆర్ నివేదిక పంపినట్లు చెప్పారు. భారీ ఖర్చు కారణంగా ప్రభుత్వ అనుమతి కోసం వేచి చూస్తున్నట్లు ఆయన చెప్పారు. కాబోయే బడ్జెట్ లో ఇట్టి నివేదిక పొందుపరచనున్నట్లు ఆయన వివరించారు. ఈ సంవత్సరంలోనే 20 కోట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు ప్రారంభమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు నెలల్లో ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రారంభం చేనున్నట్లు మొదటగా తెలుగు భాషలో తర్వాత మిగతా భాషలో ముద్రించే ప్రయత్నం చేస్తామని, అదేవిధంగా టీవీ ఛానల్ ఏర్పాటుకు ముందుకెళ్తున్నట్లు మాసపత్రిక, టీవీ ఛానల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఆధునిక తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి క్షేత్ర మహిమ, జరిగే కార్యక్రమాలు ప్రసారమవుతాయని ఈవో వివరించారు. ప్రత్యేక కూడళ్లలో విగ్రహాల ఏర్పాటు కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నట్లు మొదటగా బోర్డుల ఏర్పాటు చేసి అనంతరం 3.6 కోట్ల రూపాయలతో విగ్రహాల ఏర్పాటు జరుగుతుందని దాతలు ముందుకు వస్తే కార్యక్రమం వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక భావన మరింత ఉట్టిపడే విధంగా టీటీడీ తరాల్లో యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలను ఏర్పాటు చేసి భక్తులకు సేవలందించేందుకు మరిన్ని చర్యలు తీసుకోన్నట్లు ఆయన చెప్పారు. వాహన పూజల ఏర్పాటు ఆలయం ముందు స్థలంలో జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు త్వరలోనే వాహన పూజలు ఆలయం ముందు భాగంలో జరుగుతాయని ఇవో చెప్పారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు చేసుకునే పుణ్య దంపతులకు ప్రసాదము ప్రతిమ వస్త్రాలు అందించే విధంగా త్వరలోనే చర్యలు తీసుకొని ఉన్నట్లు అందుకు 800 రూపాయల నుండి 1000 రూపాయలకు టికెట్టు ధర పెంచుతున్నట్లు ఈఓ చెప్పారు. స్వామివారి చెంత సత్యనారాయణ స్వామి వ్రత పూజలు చేసుకునే భక్తుల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. దీంతో వ్రత పూజలు చేసుకున్న పుణ్య దాంపతులు తమ ఇంటికి ప్రసాదము, వస్త్రము, స్వామివారి ప్రతిమను తీసుకెళ్తారని వారికి ఎంతో తృప్తి ఉంటుందని చెప్పారు. ఆలయ భద్రత దృశ్య 50 మంది ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిని టెండర్ల ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు సంవత్సరం పాటు కొనసాగిన అనంతరం ప్రభుత్వం ద్వారా సెక్యూరిటీ సిబ్బంది ఏర్పాటు జరుగుతుందని ఆయన చెప్పారు. టీటీడీ తరహాలో 5000 రూపాయలు గరుడ టికెట్టు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ ప్రతిపాదన పంపినట్లు అంగీకారం వచ్చిన వెంటనే గరుడ టికెట్టు ఆలయంలో అమలు చేయనున్నట్లు చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆర్థిక భారం పడకుండా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఈవో వెంకట్రావు చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 50 శాతం పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు. శనివారం కట్టంగూర్ ఎంపీడీఓ కార్యాల యంలో పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణ పురోగతిపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రౌండింగ్ కానీ గ్రామాల్లో వెంటనే ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రౌండింగ్ పురోగతి లేనట్లయితే సంబ ంధిత పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆది, సోమ వారాలు కూడా పంచాయతీ కార్యదర్శులు పని చేస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయా లన్నారు. వన మహోత్సవం కింద మండలానికి నిర్దేశిం చిన లక్ష్యం ప్రకారం గుంతల తవ్వకం, మొక్కలు నాటడం సకా లంలో పూర్తి చేయాలని ఏపీఓకు సూచించారు. మం డలంలో ఉన్న ఆసైన్డ్ భూములన్నీ ఎప్పటికప్పుడు సమోదు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఓ యారాల అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, డిప్యూటీ తాసీల్దార్ అల్బర్ట్ ఫ్రాంక్లిన్, ఏపీఓ కడెం రాం మోహన్, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు జయసుధ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్



**తిప్పర్తి ప్రభాతవార్త. జూలై 19** శనివారం ఆయన తిప్పర్తి లో తాసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి ్త్ర, షాదీ ముబారక్ కార్డులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, అలాంటిది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇస్తున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రేషన్ కార్డులు రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని చెప్పారు. నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు . సన్న బియ్యం దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు రాని వారందరూ రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇది నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు. శనివారం వరకు 10,001 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. అంతేకాక 12733 మందిని రేషన్ కార్డులలో నమోదు చేయడం జరిగింది. కల్యాణ లక్ష్మి ్త్ర ,షాదీ ముబారక్ పథకం కింద చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పరుశురాం. తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్. పాదురి శ్రీనివాస్ రెడ్డి. ముత్తినేని శ్యాంసుందర్. వెంకట్ రామ్ రెడ్డి. ఎల్లంల సతీష్ రెడ్డి. పల్లె ఎల్లయ్య. బొల్లెద్దు అంబేద్కర్. పుల్ల బట్ల ప్రవీణ్ కుమార్ శర్మ. కోన వెంకన్న. బత్తిని మట్టయ్య గౌడ్. వనపర్తి గోదా కృష్ణారెడ్డి .పల్లపు వెంకన్న. మాతంగి శోభన్ బాబు. ఏపూరి ఆనంద్. గుండు శ్రీనివాస్. కుక్కల రమేష్ రెడ్డి. బత్తుల సోమరాజు. వంగూరు గిరి. గుండెబోయిన సైదులు. మమ్మద్ గౌస్ బాషా.

## పంట కాలువల ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి

### అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### మాజీ జెడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



**జులై 19 ప్రభాతవార్త తిప్పర్తి** ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి ఇవ్వాలని పంట కాలువల ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని తిప్పర్తి మాజీ జడ్పిటిసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం తిప్పర్తి మండల కమిటీ సమావేశంలో సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండలంలో చందనపల్లి నుంచి ఇండ్లురు వరకు మరియు మామిడాల మీదగా ఎల్లమ్మగూడెం వరకు రోడ్లను డబల్ రోడ్లుగా మార్చి ప్రారంభించి సంవత్సరం అయిపోతుందని ఇంతవరకు పూర్తి కాలేదని వెంటనే వేగవంతం చేసి పూర్తిచేయాలని అన్నారు గ్రామాలలో పార్టీల ప్రాతిపదిక కాకుండా నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలని ఎంపిక చేసిన వాటిలో అవకతవకలను అరికట్టాలని పంట కాలువల ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందే విధంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు గ్రామాలలోకి వెళ్లే లింకు రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయని వెంటనే మరమ్మతులు చేయాలని అన్నారు గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు మండలంలో విద్యుత్ బ్రేక్ డౌన్ ఎక్కువగా అంతరాయాలు వస్తున్నాయని ఆ సమస్యను పరిష్కరించాలని వర్షాకాలం ప్రభావంగా సీజన్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి మండల కార్యదర్శి మన్నెం బిక్షం నాయకులు జంజరాల సైదులు భీమగాని గణేష్ దొంగలు వెంకన్న జంజీరాల ఉమా మాలి భార్గవి తదితరులు పాల్గొన్నారు

## హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం:

### యడవల్లి విజయేందర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జూలై 19:** హామీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేందర్ రెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం కొట్టాల, చల్మారెడ్డి గూడెం, హాజరు గూడెం గ్రామాల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకంటే ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు పరచడంలో విఫలం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకుందన్నారు. ప్రజా,రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసి, గ్రామాలలో స్థానిక ఎన్నికల కోసమే అరకొరగా రైతుల ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేశారని అన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై పోలీసులతో అక్రమ కేసులు పెట్టీ హింసిస్తున్నారని అక్రమ కేసులకు భయపడేది లేదని,



కార్యకర్తలకు అండగా ఉండి కాపాడుకుంటామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, చేగొండి కృష్ణ , బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, దుండిగల్ వెంక టేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు దుండిగల్ నరసింహ, వాహబ్, వీర్రాజు, దుబ్బ శివాజీ, నాగరాజు, తోకల అంజయ్య, గురజాల సైదులు, మోలానా, రేఖ శ్రీనివాస్, జానపాటి భాస్కర్, రవి, పిచ్చయ్య, వంశీ, వెంక టయ్య మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య లో ఘనంగా బోనాల పండుగ

***హాలియా, ప్రభాతవార్త, జూలై 19:***

హాలియా మున్సిపాలిటీలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలతో అమ్మవారికి ప్రసాదం నివేదించారు. విద్యార్థులు పోతురాజు వేషధారణతో అలరించడంతోపాటు బోనాల పండగ విశిష్టతను తెలిపే పాటలతో నృత్యాలు చేసి అలరించారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎస్కే.యాస్మిన్ మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయమైన బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. సాంప్రదాయ పండుగలను గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో చాపల నరేందర్ ఉపాధ్యాయులు జయంత్, నరేష్, సాయి రామ్, దేవేందర్, శ్రీలక్ష్మి ్త్ర, మోనిక, రమాదేవి, సునీత, తస్లీమ్, శైలజ, రత్న కుమారి, నజియా పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## ఘనంగా ఆషాడ మాసం గోరింటాకు మహోత్సవం



**పెద్దవూర జూలై 19 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బాలికలు, మహిళా ఉపాధ్యాయులు ఆషాడ మాస గోరింటాకు మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమంలో బాలికలు ఉపాధ్యాయు రాలకు ఉపాధ్యాయురాలు విద్యారు లకు గోరింటాకు పంచు కున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తరి రాములు ఉపాధ్యా యులు రమాదేవి, కృష్ణయ్య, చంద్రమణి, శంకర్, భాస్కర్, అనిల్,వాల్యా జతిన్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, రాములు,అరవింద్ రెడ్డి,శ్రీనివాస్, లోకేష్, గౌతమ్, మధు, సైదులు, శ్యాంబాబు పాల్గొన్నారు

## నాయకునితండా లో హెల్త్ క్యాంపు శిబిరం



**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 20:** మండల పరిధిలోని నాయకుని తండా లో చింతలపాలెం ప్రాథమిక కేంద్రం వారి ఆధ్వర్యంలో డాక్టర్ రతన్ స్టెఫి హెల్త్ క్యాంపు శిబిరం నిర్వహించారు.గర్భిణులు ప్రభుత్వాస్పత్రి లోనే ప్రసవం చేయించు కోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పై పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మేరావత్ ముని నాయక్, ఏ ఎన్ ఎం సి.హెచ్ ప్రమీల,కాంగ్రెస్ నాయకులు బిచ్యాలు నాయక్, నాగేందర్ నాయక్, మహిళలు, వృద్ధులు, గ్రామస్తులు,తదితరులు.. పాల్గొన్నారు.

## సబ్సిడీపై పశు గ్రాసం విత్తనాలు

**నిడమనూరు ప్రభాతవార్త జులై 19** మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యశాల డాక్టర్ వెంకట్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దిబీ శీ24లీనీ ఐదు కి. కు సబ్సిడీ పోను( ధర రు. 123.125) ధర 5.కి బ్యాగు లభించునని ఆయన తెలిపారు. మండలంలో పశువులు ఉన్న రైతులు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని మండలంలోని పశు వైద్యశాల ప్రదించాలని కోరారు. ప్రభుత్వం సబ్సిడీ75 శాతం పొందగలరని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వయం అధ్యయనం కీలకం

**నల్లగొండ, ప్రభాతవార్త, జూలై 19 :** విద్యార్థులకు అధ్యాపకుల బోధనతోపాటు స్వీయ అధ్యయనం తప్పనిసరి అని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. శనివారం కళాశాలలోని బియ్యస్సీ గణితశాస్త్రం, భౌతిక శాస్త్రం విద్యార్థులకు ఒరియంటేషన్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ లైబ్రరీని వినియోగించుకొని విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలని అన్నారు. కళాశాలలోని అన్ని సౌకర్యాలను, అవకాశాలను వాడుకొని ఎదగాలని అన్నారు. చదివితేనే భవిష్యత్ బంగారు మయం అవుతుందని అన్నారు. ఐ ఐ టి ముంబైలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో మెమోరాండం ఆఫ్ అండర్ స్థాండింగ్ ఉందని అన్నారు. విద్యార్థులు స్వయం కోర్సులను కూడా వినియోగించుకొని ఆయా సబ్జెక్ట్ లలో ముందుకు పోవాలని అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి సమాజ సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్, భౌతికశాస్త్రం విభాగం అధ్యక్షులు డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, గణితశాస్త్రం విభాగం అధ్యక్షులు వెంకట్ రెడ్డి, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, ఎన్ సి సి కేర్ టేకర్ సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డా. ఎ. మల్లేశం, అధ్యాపకులు అనిల్ కుమార్, వెంకటేశం, వెంకటరమణ, అరుణకుమారి, డా. వి. వి.ఆర్. ప్రసన్నకుమార్, థౌసిఫ్, మధుకర్, కనకయ్య, బాల కార్తిక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



*మునగాల, జూలై 19, ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం చట్టం అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ మునగాల మండల ద్వితీయ మహాసభలు సుందరయ్య భవనంలో ఎల్ నాగార్జున అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వాలు గత 30సం 40 సంవత్సరాల నుండి చాకిరి చేయించుకుంటూ పర్మినెంట్ చేయకుండా వారిని మోసం చేస్తుందన్నారు.గ్రామపంచాయతీ కార్మికులు పారిశుద్ధ నిర్మాణంలో భాగంగా సైడ్ కాలువలు శుభ్రం చేస్తూ మంచినీటిని సరఫరా చేస్తూ వీధిలైట్లు డంపింగ్ యార్డ్ ట్రాక్టర్ నిర్వహణ చెట్ల పెంపకం తదితర పనులు చేయుచు కొంటున్నారని అన్నారు.మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని జీవో నెంబర్ 51 ని సవరించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు గ్రామపంచాయతీ కార్మికులకు అనేక వాగ్దానాలు చేశారని తమ మేనిఫెస్టో పెట్టుకున్న నేపథ్యంలో వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ మహాసభలో గ్రామపంచాయతీ ఎంప్లాయ్ సెండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు చిట్యాల రవిచంద్ర, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, హమాలీ వర్కర్స్ మండల అధ్యక్షులు అనంత మైసయ్య గౌడ్, పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన మండల కమిటీ అధ్యక్షులు ఎల్ నాగార్జున, కార్యదర్శి ఎం వెంకన్న, కోశాధికారి డి రవికుమార్, ఉపాధ్యక్షులు రేణుక, ముత్తయ్య,సహాయ కార్యదర్శిలు పరశురాములు, ఎస్ నాగరాజు,వి వెంకటేశ్వర్లు, వీరుతోపాటు మరో21 మంది మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## ఇంటర్నెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన



*మునగాల, జూలై 19, ప్రభాతవార్త:*

విద్యార్థిని విద్యార్థులు ఇంటర్నెట్ సౌకర్యాన్ని అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని కోదాడ షీ టీం ఎస్సై మాధురి అన్నారుశనివారం మునగాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో షీటీమ్స్, సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై మాధురి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ అధ్వర్యంలో షీ టీమ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు అన్నారు. బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దుఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలన్నారు. మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టినతేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు.

## ఫీజు బకాయిలు చెల్లించాలి

*నడిగూడెం, జూలై 19, ప్రభాతవార్త:*

పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు కోరుతున్నారు. ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థుల భవిష్యత్తులో ప్రభుత్వము ఆదుకుంటుందని రాష్ట్రవ్యాప్తంగా రెండు సంవత్సరాల పైగా బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. 150 కోట్లకు పైగా బకాయలు చెల్లించాల్సి ఉందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు అప్పులతో పాఠశాలలను నడపలేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనలో చేపట్టినప్పటికీ ప్రభుత్వము స్పందించకపోవడం అన్యాయం అంటున్నారు. బకాయిలు విడుదల చేయాలని ఈనెల 23న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందుకు ఎస్ఎఫ్ఐ తో పాటు ఇతర వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## రెచ్చిపోతున్న చిల్లర దొంగలు

## పెరుగుతున్న దొంగతనాలు

*మునగాల, జూలై 19, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్థానిక చెరువుగట్టు శివాలయం పక్కనే ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు ఆలయాలలోకి చొరబడి దేవాలయంలోని హుండీలను పగలగొట్టి హుండీలో భక్తులు చెల్లించిన కానుకలను ఎత్తుకెళ్లారు. పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి అలంకరించిన వెండి ముక్కుపుడక అపహరించారు. సుమారు లక్ష రూపాయల వరకు ఇరు దేవాలయాలలో దొంగలు అపహరించినట్లు సమాచారం.అదేవిధంగా మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయ బజార్లో భాస్కర్ పురోహితులు ఇంటిముందు నిలిపిన తన సొంత గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని గురువారం రాత్రి దొంగలు అపహరించారు. ఈ సంఘటనలో అనుమానిత దొంగలు పోలీసుల అదుపులో ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నియోజకవర్గ సమస్యలపై

## ఎ.పి. మంత్రి లోకేష్ వినతి

*మునగాల, జూలై 19, ప్రభాతవార్త:*



తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి. నారా లోకేష్ ను ఆయన నివాసం లో ఉండవల్లి మండల పరిధిలోని నర్సింహపురం గ్రామానికి చెందిన. టిడిపి సీనియర్ నాయకులు సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ. కలిసి నియోజకవర్గ స్థాయి టిడిపి పార్టీ కి సంబంధించిన వివిధ అంశాలను. ప్రస్తావిస్తూ రాసిన లేఖను లోకేష్ కు అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. కోదాడ నియోజకవర్గం తో పాటు. తెలంగాణా లో తెలుగు దేశం పార్టీ అవసరాన్ని ఇటీవల జరిగిన పార్టీ సంస్థాగత మండల కమిటీల నియామకాలు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి గతంలో తాను చేసిన పార్టీ కార్యక్రమాలతో పాటు గత పది హేను సంవత్సరాలుగా సామాజిక కార్యక్రమాలకు సంబంధించిన వివిధ దినపత్రిక లో ప్రచురించిన ప్రతులను లోకేష్ కు అందజేసినట్లు తెలిపారు.అదేవిధంగా. అధికారం దూరం అయి. ఇరవై సంవత్సరాలు పైబడిన. క్షేత్ర స్థాయిలో. ఇప్పటికీ. కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నారని పార్టీ పెద్దలు. ఇక్కడ పార్టీ పై దృష్టి పెడితే తెలంగాణ లో పార్టీ కి పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అదే విధంగా ఇటీవల వివిధ దినపత్రిక లో వచ్చిన వార్తల గురించి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు గురించి ప్రస్తావించగా. ప్రస్తుతం తెలంగాణా రాజకీయాలు తన చుట్టే తిరుగుతున్నాయి అని. రాబోయే రోజుల్లో తెలంగాణ పై దృష్టి పెడతాను అని నిరంతరం కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తమకు రెండు రాష్ట్రాల ప్రజలు రెండు కళ్ళు లాంటి వారని పేర్కొన్నారు.రెండు దశాబ్దాల గా అధికారం లేకపోయినా పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ పార్టీ ప్రతిష్టను కాపాడుతున్న నిస్వార్థ కార్యకర్తలకు ఔత్సాహిక యువత కు మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని ఇటీవల తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు దేశంలో ఏ పార్టీ ఇవ్వని విధంగా ఐదు లక్షల ప్రమాద బీమా ఇస్తున్నాం అని పార్టీ కి కార్యకర్తలే పునాది అని వారిని కాపాడుకోవడమే తమ లక్ష్యమని రాబోయే రోజుల్లో తెలంగాణ కార్యకర్తలకు అండగా ఉంటామని వారి బాధ్యత కూడా తానే తీసుకుని పార్టీ ని సంస్థాగతంగా మరింతగా బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందని లోకేష్ అన్నారని సత్యనారాయణ తెలిపారు.





## పచ్చదనం పరిశుభ్రత



*నడిగూడెం, జూలై 19, ప్రభాతవార్త:*

స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ల చేత పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ గౌరవ కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ కళాశాల అధ్యాపకులు ఉపేందర్,మహేష్,నగేష్, వీరన్న, మదార్, ధనుంజయ్,శైలజ, మణి,కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన భూసారం





*నడిగూడెం, జూలై 19, ప్రభాతవార్త:*

ప్రభుత్వము అందజేసిన సబ్సిడీపై జీలుగు విత్తనాలు వ్యవసాయ భూములు ల్లో చల్లడంతో ఏపుగా పెరిగి పచ్చి రొట్టె ఎరువుగా అందుబాటులోకి వచ్చి భూసారం పెరిగిందని రైతులు పేర్కొన్నారు. మండలం లో ఆయకట్టు గ్రామాల్లో ఎంతోమంది రైతులు జీలుగ విత్తనాలు వ్యవసాయ భూముల్లో చల్లారు. ప్రతికూల వాతావరణం తో కొంత ఇబ్బంది జరిగిందని రైతులు పేర్కొన్నారు. అయినప్పటికీ నీటి వనరులు వినియోగించుకొని రెండు తడులు ఇచ్చారు. పచ్చి రొట్టె ఎరువుగా అందుబాటులోకి రావడంతో పాటు భూసారం పెరిగిందని చీడపీడలను పట్టుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన రైతు మారిశెట్టి నరసింహారావు అన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులంతా జీలుగా పెసర సాగు చేసి వచ్చిన ఎరువులుగా ఉపయోగించి భూమిని ఆరోగ్యంగా ఉంచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. తాను మూడు ఎకరాలలో జీలుగా సాగు చేసినట్లు మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు.

## ప్రజలకు చేసిన సేవ ఎనలేనిది

*నడిగూడెం, జూలై 19, ప్రభాతవార్త:*



ఆర్ఎంపి వైద్యులుగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా కాగిత రామచంద్ర పురానికి డాక్టర్ మందడి సత్యనారాయణ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరు వెంకటరెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో నిర్వహించిన సత్యనారాయణ రెడ్డి సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఆర్.ఎం.పి వైద్యుడిగా గ్రామానికి కాక పక్కన ఉన్న కరివిరాల ,కోడిపుంజులగూడెం, మందడి నర్సయ్య గూడెం ,పలు తండాల ప్రజలకు వైద్య సేవలు చేసి ఎంతో మందిని కాపాడారని కొనియాడారు. అదేవిధంగా ఎన్నికలు ఏదైనా కాంగ్రెస్ పార్టీ మెజార్టీకి గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, పీఏసీఎస్ ల గెలుపుకు ఆయన వ్యూహాలు రచించే వారిని గుర్తు చేశారు .ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచి కంటి వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి బంధారపు మల్లికార్జున్, బోళ్ల వీర రెడ్డి, తుమ్మేటివెంకటరామిరెడ్డి ,అలుగుబల్లి జైపాల్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, కోదాడ గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎస్ కె. రహీం, పత్తిపాక జనార్దన్ ,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## లింగేశ్వర స్వామి ఆలయ కమిటీని రద్దు చేయాలి

*భువనగిరి రూరల్ జూలై 19 ప్రభాతవార్త*

:భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామ లింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీని గ్రామ పెద్దల ప్రమేయం లేకుండా దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీని వేశారని అట్టి కమిటీని రద్దుచేయాలని శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా. ర్యాకల శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ పెద్దలకు సమాచారం లేకుండా లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీని ఏకపక్షంగా వేశారని దేవాలయం విషయంలో రాజకీయాలు చేయొద్దని కమిటీని తక్షణమే రద్దుచేసి గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు నూతన కమిటీని వేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన



చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగరాజు, గిరిబాబు మైసయ్య, వెంకటేష్, గోవర్ధన్ కిరణ్, సందీప్, రామకృష్ణ, మధు, కృష్ణ, రాములు, నరసింహ, రాజు, కొండల్, భాస్కర్, మహేష్, రమేష్, బాలయ్య, పోచయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను సత్వరగా పరిష్కరించాలి

*భువనగిరి, జూలై 19 ప్రభాతవార్త:*

సోషల్ సమ్మరీ రివిజన్ 2025 సంవత్సరానికి సంబంధించిన ఫారం 6, 7,8( క్లెయిమ్స్, అబ్జెక్షన్స్ ) లో పెండింగ్ ఉన్నవి త్వరితగతిన పరిశీలించి వెంటనే డిస్పోజ్ చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి హైదరాబాద్ నుండి తీసుకున్న వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గం 94 , ఆలేరు నియోజకవర్గం 97 కు సంబంధించిన క్లెయిమ్స్ , అబ్జెక్షన్స్ ( నూతన ఓటరు నమోదు, సవరణ, తొలగింపు, బదిలీ, ఫోటో మార్పిడి, మరణించిన వారిని తొలగించుట ) తదితర సవరణలను త్వరగా పరిశీలించి డిస్పోజ్ చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. నిస్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈమేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని,



అర్హులందరూ ఓటరు జాబితాలో చేరేలా చైతన్యపరచాలని అన్నారు. ఈ నెల 3 నుండి 17 వ తారీఖు వరకు జరిగిన బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు నేషనల్ లెవెల్ ట్రైనింగ్ లో ఎవరైనా పాల్గొనక పోతే వారికి ఈ నెల 23 న ట్రైనింగ్ నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్ తో త్వరతగతిన పరిశీలించి వెంటనే ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్, ఎలక్షన్ డి.టి.లు, ఎలక్షన్ సూపరింటెండెంట్ కృష్ణ, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగుల సదరం ధ్రువీకరణ పత్రాలకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

*గుండాల, జూలై 19 ప్రభాతవార్త*

గుండాల మండల పరిధిలోని గ్రామాల దివ్యాంగులకు ప్రభుత్వం నుండి పొందిన సదరం ధృవీకరణ పత్రాలకు ఆధార్ నంబర్, ఫోన్ నంబర్ అనుసంధానం చేయడం తప్పనిసరి అని దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఇమ్మడి నటరాజ్ వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో జారీ చేసిన వైకల్య ధృవీకరణ పత్రాల్లో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ వంటి కీలకమైన వివరాల లేని కారణంగా అనేక విధంగా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసి యు ఐ డి కార్డు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సదరం ధృవీకరణ పత్రం ఉన్న దివ్యాంగులు వీటికి తమ ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ను తప్పనిసరిగా అనుసంధానం చేయాలని సూచించారు. ఈ చర్య వల్ల ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు మరింత సులభంగా సరిగ్గా లబ్ధిదారుల వరకు చేరతాయని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని దివ్యాంగులు వైద్య శిబిరాల ద్వారా లేదా సంబంధిత శాఖల సహాయంతో వీటి అనుసంధాన ప్రక్రియను పూర్తిచేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరికీ ఇండ్లు ఇస్తాం ఎమ్మెల్యే

*అడ్డగూడూరు, జూలై 19 ప్రభాతవార్త:*

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం అడ్డగూడూరు, చిన్నపడిశాల గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రితో మాట్లాడి తుంగతుర్తి నియోజకవర్గానికి అదనంగా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత తనదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని లబ్దిదారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో రెండో విడత దళిత బంధు ఎంపికైన లబ్దిదారులు తమకు దళిత బంధు నిధులు అందించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఎంపీ ఓ ప్రేమలత, పంచాయతీ




కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఐటికాల చిరంజీవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమన్న, బాలెంల సైదులు, పూజారి నర్సయ్య గౌడ్, పూల పెల్లి సోమిరెడ్డి, బొమ్మగాని లక్ష్మయ్య, గోలి రాం రెడ్డి, కేసారం శ్రీనివాస్ రెడ్డి, తీగల గోవర్ధన్ రెడ్డి, బాలెంల సురేష్, దప్పు వెంకన్న, ఇందిరమ్మ లబ్దిదారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రా సౌండ్ వ్యవస్థాపక దినోత్సవం

*బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఏం ఆసుపత్రిలో రేడియో డయాగ్నోసిస్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అహంతెం శాంతా సింగ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రా సౌండ్ ఐదవ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు రోజులు సిఎంఈ ఆచరణాత్మక శవ పరీక్ష వర్క్ షాప్ లను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో అకాడమిక్స్ డీన్ నితిన్ అశోక్ జాన్, రేడియో డయాగ్నస్టిక్స్ మెడికల్ సూపరెంటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా సమక్షంలో నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో విద్యా సెషన్ లు, పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రా సౌండ్ ద్వారా వాయు మార్గం, ఊపిరితిత్తులు, ఉదర అమూల్యాంకనం వంటి ముఖ్యమైన నైపుణ్యాలపై దృష్టి సారించాయి. ఈ కార్యక్రమంలో రేడియాలజిస్టులు, అత్యవసర వైద్యులు, అనస్థిషియాలజిస్టులు, జనరల్ సర్జన్లు, క్రిటికల్ కేర్ నిపుణులు, 120 మందికి పైగా ఇంటర్ డిసిప్లినరీ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు సహాయంతో రెండు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ లో 14 అల్ట్రా సౌండ్ యంత్రాలను సమీకరించారు.






## సీఎం సహాయనిధి.. పేదలకు పెన్నిధి

*బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త:*



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని రాముని గుండ్ల తండా గ్రామ పరిధిలోగల గోపగాని తండా కు చెందిన బానోత్ లక్ష్మణ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.34000 చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్యం వరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందిన కృషిచేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ సీనియర్ నాయకుడు బానోత్ గోపి నాయక్, భాను సూర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*వలిగొండ జూలై 19 ప్రభాతవార్త:*



విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పబ్బు నారాయణ, ట్రస్ట్ సభ్యులు తుర్కపల్లి సురేందర్ లు అన్నారు. శనివారం మండలంలోని గోకారం, వర్కట్పల్లి, సంగెం, నేలపట్ల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థులకు సుమారు 3 లక్షల రూపాయల విలువైన స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కా. చెర్క జగన్నాథం 28 సంవత్సరాల క్రితం గ్రామ సర్పంచ్ గా, ఈ ప్రాంతంలో ప్రజానాయకుడిగా ప్రజలకు ఎంతో సేవ చేశాడని ఆయన అనేక మంది విద్యార్థులకు విద్య అవకాశాలను అందించడంలో చాలా కృషి చేశాడని అన్నారు. జగన్నాథం ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 3 సంవత్సరాలుగా విద్యార్థులకు అవసరమయ్యే బ్యాగులు, నోటు పుస్తకాలు, జామెట్రీ, ప్రజలకు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్లో ఈ సేవ కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నారీ రామస్వామి, కవిడే సురేష్, పబ్బు యాదగిరి, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా సంబంధాలఖిపై రాష్ట్రస్థాయి సదస్సు

*బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త:*

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో ఖిశాంతి, సామరస్యం పెంపొందించడానికి ప్రజా సంబంధాలుఖి అనే అంశంపై ఆదివారం రాష్ట్రస్థాయి సదస్సు జరగనుంది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలోని మహదేవపురం గ్రామ పరిధిలో గల బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ లో జరిగే ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు బ్రహ్మకుమారీస్ మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బీ.కె సరళ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సమాజంలోని విభిన్న రంగాలు, వర్గాలు, వ్యక్తుల మధ్య అవగాహన, ఐక్యతను పెంపొందించే పీఆర్ రంగానికి ఈ సదస్సు దోహదపడుతుందని వివరించారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి



**కొండమల్లేపల్లి,19జూలై,ప్రభాతవార్త:** యువత అన్ని రంగాల్లో రాణించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ తనయుడు,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రమావత్ హిమావంత్ కుమార్ అన్నారు.శనివారం కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో హిమావంత్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను హిమావంత్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుందని అన్నారు.క్రీడాకారులు జిల్లాస్థాయి క్రీడల్లో రాణించాలని,యువతకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులసిరామ్,రమావత్ రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ వాజిద్‌పాషా,మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్,గ్రామ అధ్యక్షులు పంగ లాలయ్య,జంగీర్,రాపర్తి శ్రీను, యాద గిరిగి, పంగ రామయ్య,బొడ్డుపల్లి యాదయ్య, పంది హరికృష్ణ,కావటి వెంకటేష్,కొర్ర భీమా, అఫ్రోజ్,నిర్వాహకులు పంగ మల్లేష్, చింటూ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



**చండూరు,19జూలై,ప్రభాతవార్త:** చండూరు మున్సిపల్ మహిళా కాంగ్రెస్ కమిటీ కార్యకర్తల సమావేశాన్నిశనివారం మున్సిపల్ అధ్యక్షురాలు కారింగు పల్లవిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాఅధ్యక్షురాలు గోపగాని మాధవి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.మహిళా సంఘాలద్వారా వడ్డీలేని రుణాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు.అదేవిదంగా ప్రజా పాలనలో ప్రభుత్వం ఇస్తున్న సన్నబియం,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్‌కార్డులు,తదితర కార్యక్రమాల గురించి వివరించారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి చేపడుతున్న,కాంగ్రెస్ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళాకాంగ్రెస్ పార్టీ నాయకురాలు బోడ సునీత,సంగెపు విజయ,కళ్లెం కవిత,ఖమ్రున్నిసాబేగం, సోనీ,తస్లీమ్,ఉప్పరబోయిన పద్మ,భూతరాజు పార్వతి,గంజి వరలక్ష్మి,గుంటి శోభ,షమీమ్, హసీనా,గానుగు రమాదేవి,కారింగు కలమ్మ, దోమలపల్లి మమత, భూక్యా మంగ,ఆఫ్రిన్,తదితరులు పాల్గొన్నారు.

# డాన్‌బోస్కో కాలేజీలో నాయకత్వంపై సదస్సు

**చండూరు,19జూలై,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలోగల డాన్‌బోస్కో కాలేజీలో శనివారం ఇంటర్మీడియట్ విద్యార్థులకోసం నాయకత్వ లక్షణాలపై ఒక ప్రత్యేకమైన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సు హైద్రాబాద్‌నుండి రేవ్ ఫ్లా స్లీవా ప్రసంగించారు.భవిష్యత్ నాయకులైన విద్యార్థులకు అవసరమైన దృష్టి,నైతికత,బాధ్యత వంటి ఆంశాలపై ఆయన స్పష్టంగా



వివరించారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ గుణాలను పెంపొందించేందుకు ప్రేరణ ఇచ్చింది. కార్యక్రవం అనంతరం కాలేజీలో కాలేజ్ ప్యూపిల్ లీడర్ ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో మొదటి ప్రతినిధిగా విజయ్ (ఎంపిసిద్వితీయ సంవత్సరం) సిపిఎల్‌గా ఎన్నియ్యాడు.ప్రణయ్ బైపిసి ఏసిపిఎల్‌గా,శివ సిఈసి కాలేజ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ప్రిన్సిపాల్ ఫా విల్సన్ ,సిబ్బంది ఎన్నికైన విద్యార్థులను అభినందించారు.

## ఎస్ఐకి వీడ్కోలు....నూతన ఎస్ఐకి ఘన స్వాగతం

**గట్టుప్పల్,19జూలై,ప్రభాతవార్త:**



గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సంజీవరెడ్డిని కాంగ్రెస్‌పార్టీ గట్టుప్పల్ మండల సేవాదళ్ అధ్యక్షుడు రావుల పర్వతాలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజల పట్ల మానవీయ ధృక్పధంతో చట్టాన్ని అమలు చేయాలని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.అదే సందర్భంలో గతంలో గట్టుప్పల్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన గుత్తా వెంకట్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది.స్థానిక నాయకులు,పోలీస్ సిబ్బంది ఆయనను శాలువాతో సత్కరించి,సేవలను ప్రశంసించారు.గట్టుప్పల్ మండల ప్రజలు ఎన్నటికీ మీ సేవలు మర్చిపోలేరని వీడ్కోలు సభలో పేర్కొన్నారు.కార్యక్రమంలో పోలీస్‌శాఖ సిబ్బంది,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా సంజీవరెడ్డి బాధ్యతల స్వీకరణ

**గట్టుప్పల్,19జూలై,ప్రభాతవార్త:**



గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా గుత్తా వెంకట్‌రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సంజీవరెడ్డి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.. స్థానికంగా శాంతిభద్రతల పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు.ప్రజల సహ కారంతో నియమాలను కట్టుదిట్టంగా అమలు చేస్తానని తెలిపారు. గుత్తా వెంకట్‌రెడ్డికి వీడ్కోలు పలికి ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ ఎం. సుదర్శన్, డబల్ పిసిలు అఫ్రిన్ జాన్సీ,హోంగార్డు ప్రసాద్, పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన జిల్లా ఎస్పీ

## ...విధులపట్ల నిర్లక్ష్యం వహించిన ఏఎస్‌పై వేటు

## ...ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ

## ...విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ...ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**చింతపల్లి,19జూలై,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిననాటినుండి జిల్లాలో పారదర్శకమైన పోలీసింగ్ ఉండేలా నిరంతరం శ్రమిస్తున్న జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ సమాజంలోనే కాదు పోలీస్‌శాఖలో అవకతవకలు జరిగినా ఉపేక్షించకుండా సత్వర చర్యలు చేపడుతూ ప్రజలకు చట్టాలపై నమ్మకం కలిగేలా చూస్తున్నారు.దీనికి నిలువెత్తు నిదర్శనమే ఆరోపణలు



డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఏఎస్ఐ చేతివాటం..

...మందు బాబుల నుండి గ"మత్తు"గా వసూలు

...నడిరోడ్డుపైనే డ్రంక్ అండ్ డ్రైవ్ సెటిల్మెంట్లు

...కాసులు ఇస్తే కోర్టుకు వెళ్లక్కరలేదు

...ఎక్కడ విధులు నిర్వహించినా మారని ఏఎస్ఐ తీరు

...వార్త పత్రికకు గోడు వెళ్లబుచ్చుకున్న బాధితుడు

చింతపల్లి,18జూలై,ప్రభాతవార్త:

ఎదుర్కొంటున్న ఓ ఏఎస్ఐపై వెంటనే చర్యలు తీసుకోవడం.వివరాల్లోకి వెళితే.. శనివారం వార్త పత్రికలో " డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఏఎస్ఐ చేతివాటం' ' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా ఎస్పీ వెంటనే స్పందించారు.విధులపట్ల నిర్లక్ష్యం వహించిన ఏఎస్ఐను ఎస్పీ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.వెంటనే స్పందించిన జిల్లా పోలీస్ బాస్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు భరోసా కల్పించేలా బాధితుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలని,విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.




## " అధికారులూ...నన్ను బాగుచేయరూ..." మర్రిగూడ బస్టాండ్ ఆత్మఘోష



**మర్రిగూడ,19జూలై,ప్రభాతవార్త:** " అధికారులూ...నన్ను బాగుచేయరూ..." ఏండ్ల తరబడి నా అవరణలో గుంటలు ఏర్పడి వర్షాలు వస్తే నీరు నిలిచి ఆర్టీసి బస్సుల ఛోదకులకు,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.మాల్‌నుండి నల్లగొండ,మిర్యాలగూడనుండి మాల్ బస్సు ప్రయాణికులు నానా తంటాలు పడుతున్నారు.ప్రజా ప్రతినిధులు మారినా నా తీరుమారలేదు.గుంటలలో పడుతున్న ఇబ్బందులను ప్రయాణికులు అధికారులను,ప్రజా ప్రతినిధులను శాపనార్థాలు పెడుతున్నారు.ముఖ్యంగా ఆర్టీసి అధికారులు నల్లగొండ ఆర్ఎంఓ ,డిఓం స్పందించి మరమ్మత్తులు చేసేందుకు చర్యలు చేపట్టాలని నా ఆత్మ పరిపరివిధాలుగా ఘోషిస్తూ వేడుకుంటున్నాను..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను, నర్సరీలను పరిశీలించినఎంపిడివో



**మర్రిగూడ,19జూలై,ప్రభాతవార్త:** మండలంలోని రాంరెడ్డిపల్లి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,నర్సరీలను మర్రిగూడ ఎంపిడివో జిసి మున్నయ్య శనివారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎండివో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను దశలవారిగా నిర్మాణాలను చేపట్టి ప్రభుత్వం నుండి విధిగా బిల్లులను పొందాలని లబ్దిదారులకు సూచించారు. అనంతరం గ్రామంవలోని నర్సరీలను



సందర్శించి మొక్కల సంరక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిదంగా అతి త్వరలో మొక్కల పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నజీరాబేగం,సల్వోజు యాదయ్యచారి,లబ్దిదారులు ఉన్నారు.

## "ప్రమాదమో...వినోదమో" ట్రాన్స్కో అధికారులకే ఎరుక..

**మర్రిగూడ,19జూలై,ప్రభాతవార్త:**



కనుచూపు మేరలో ఈ విద్యుత్ స్తంభంపై కనిపిస్తున్న దృశ్యం ప్రమాదమో..వినోదమో అనే తీరును బాటసారులకు చర్చనీయాంశంగా మారింది.పట్టపగలే స్తంభంపై వెలుగుతున్న లైట్లు,తోడుగా ఓ పక్షి తీగలపై వాలిన తీరు వెరసి గుబురు తీగల్లో అలుముకున్న స్తంభం మరింత వినోదంగా కనిపిస్తోంది. మండలం లోని రాజపేట తండా గ్రామపంచాయతీ పరిధిలో ఈ దృశ్యం కనిపించడం విశేషం.

# నకిరేకల్ నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది



### నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్ .ప్రభాతవార్త. జూలై 19** నకిరేకల్ నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పిందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు, శనివారం నాడు నల్లగొండ ఎస్పి కార్యాలయంలో ఎస్పి శరత్ చంద్ర పవార్ ని కలిసి నకిరేకల్ నియోజకవర్గంలో జరుగుతున్న ఆగడాల గురించి వారికి వివరించారు, గత ఐదేండ్లు ప్రశాంతంగా ఉన్నా నకిరేకల్ నియోజక వర్గంలో కొంత మంది వ్యక్తులు కావాలని అలజడులు సృష్టిస్తున్నారని ఆరోపించారు, బిఆర్ఎస్ నాయకులనే టార్గెట్ చేసి గ్రామాల్లో కాంగ్రెస్ గుండాలు దాడులు చేస్తున్నారనీ మండిపడ్డారు, నకిరేకల్ మండంలోని తాటికల్ గ్రామంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త మనోహర్ రెడ్డి అనే వ్యక్తి ఇందిరమ్మ ఇండ్లు గతంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా పనిచేసిన వ్యక్తికే మంజూరు చేయడం పట్ల సోషల్ మీడియాలో ప్రశ్నించిందుకు మాజీ సర్పంచ్ మరియు అతని అనుచరులు విచక్షారహితంగా దాడి చేస్తే ఆ వ్యక్తి నకిరేకల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు చేయకపోగా అతనిపైనే వేరే ఫిర్యాదు పేరిట కేసులు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే ప్రోద్భలంతో వేదింపులకు గురిచేస్తున్నారని ఫైర్ అయ్యారు, కడపర్తి గ్రామంలో గోర్ల బిక్షమయ్య అనే రైతు భూ వివాదంలో ప్రత్యర్ధి ఎమ్మెల్యే గన్మెన్ అవ్వడంతో ఆ సమస్యను స్థానిక పోలీసులు సంవత్సరం నుండి పట్టించుకోవడం లేదని విమర్శించారు, మండలాపురంలో ఏర్పుల నాగమ్మ, వల్లభాపురం గ్రామంలో మాద రమేష్, కడపర్తి గ్రామంలో గోర్ల మహేష్ ల సమస్యలు నెలల తరబడి పోలీస్ స్టేషన్ లలో మగ్గుతున్నాయని ఆరోపించారు, ఎస్పి నకిరేకల్ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు...కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి నకిరేకల్ వార్డ్ కౌన్సిలర్ విజయ్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు




## నవంబర్ నాటికి ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేసి వైద్య సేవలు అందించేందుకు చర్యలు

వైద్యాధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించిన .

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నకిరేకల్. ప్రభాతవార్త. జూలై 19** శనివారం ఆమె నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు .కాంట్రాక్టర్, వైద్యాధికారి శోభారాణి తో మాట్లాడుతూ త్వరితగతిన ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ,నవంబర్ లోగా నిర్మాణం పూర్తయితే నవంబర్ నుండి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రస్తుత ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, అనస్తీసియా డాక్టర్, శోభారాణి మండల తహసిల్దార్ యాదగిరి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు

## నా అభివృద్ధికి తొలిమెట్టు జర్నలిజమే : రజాకార్ సినిమా దర్శకుడు యాట

*చిట్యాల, జులై 19,ప్రభాతవార్త*



మారుమూల గ్రామంలో పుట్టి పెరిగి, సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు పొందడానికి తొలిమెట్టుగా జర్నలిజమే కారణం అయిందని గద్దర్ అవార్డు గ్రహిత, రజాకార్ చిత్ర దర్శకుడు యాట సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఆక్స్ఫర్డ్ పాఠశాలలో టియుడబ్ల్యూజె ఐజేయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. పూలమాలవేసి, శాలువా కప్పి జ్ఞాపకను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్ సినిమా చిత్రీకరణకు ముందే సినిమా పరిశ్రమలోని ఎంతోమంది తనను బెదిరించినప్పటికీ మొక్కవోని లక్ష ్యంతో అప్పటి తెలంగాణ ప్రజల చరిత్ర, జీవన విధానం అందరికీ తెలియాలనే ఉద్దేశంతో తాను రజాకర్ చిత్రాన్ని తీశానని తెలిపారు. తాను తీసిన చిత్రానికి ఇంత ఆదరణ లభించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం చే అవార్డు రావడం తెలంగాణ ప్రజల ఆశీస్సుల వల్లే సాధ్యం అయిందన్నారు. భవిష్యత్తులో సమాజ శ్రేయస్సు కోసం మరిన్ని ఉత్తమ చిత్రాలు తీసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు యేల్ల బయ్యన్న, కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్షుడు మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, మిర్యాల ప్రకాష్, ఏళ్ల వెంకన్న, కూనూరు మధు, జిట్టా మల్లేష్ అమరోజు వెంకన్న, మెహర్ బాబు, కాలిన శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ దరఖాస్తుల ఆహ్వానం"

### డా.బెల్లి యాదయ్య. ప్రధాన ఆచార్యులు

**నకిరేకల్ .ప్రభాతవార్త. జూలై 19** 2025,26 విద్యా సంవత్సరానికిగాను ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను అతిథి అధ్యాపకులతో భర్తీ చేయనున్నట్టు ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య చెప్పారు. శనివారం రోజు కళాశాల విద్యా కమీషనర్ నుండి అతిథి అధ్యాపకుల నియామకపు మార్గదర్శకాలను అందుకున్న అనంతరం ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య పత్రికా ప్రకటవిడుదలచేస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ లోమాథ్స్ 1,జువాలజీ1, కామర్స్ 2, కంప్యూటర్ సైన్స్ 1 మొత్తం 5 ఖాళీలున్నట్లు తెలిపారు.ఈ పోస్టులకు సంబంధిత పి.జి సబ్జెక్టుల్లో 55!! మార్కులున్న జనరల్ అభ్యర్థులు, 50!! మార్కులున్న ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. పిహెచ్.డి, నెట్,సెట్ అర్హతలున్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, డిగ్రీ బోధనాను భవంగల ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25 శుక్రవారం సాయంత్రం 5 గంటల లోగా కళాశాల కార్యాలయంలో స్వయంగా అందజేయాలని ప్రధానాచార్యులు తెలిపారు.ఇంటర్వ్యూ తేదిని తదుపరి ప్రకటిస్తా ము.

## సాందీపని పాఠశాలలో తెలంగాణ బోనాల సంబరాలు

*కట్టంగూర్, జులై 19, ప్రభాతవార్త,*



మండల కేంద్రంలోని సాందీపని పాఠశాలలో శనివారము తెలంగాణ బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు బోనాలను ఎత్తుకెళ్లి మహంకాళి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పోగుల రాములు గౌడ్, ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, నిమ్మనగోటి వెంకట ప్రసాద్, అంతటి రేణుక, ఆకాంక్ష, విజయలక్ష్మి ్మ, మంగ, పావని శ్రీలేఖ్య తదితరులు ఉన్నారు.


## లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక



**చిట్యాల, జులై 19, ప్రభాతవార్త** చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పాటి దివాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా జగిని బిక్షం రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అక్కినపల్లి గణేష్, కోశాధికారిగా జంగయ్య లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, పాటి నర్సి రెడ్డి, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, దేశపాక రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, గుత్తా సతీష్ రెడ్డి లతోపాటు పలువురు లారీ ఓనర్లు ఉన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయానికి మైక్ అందచేత

*చిట్యాల, జులై 19, ప్రభాతవార్త*



మండల పరిషత్ కార్యాలయం సమీపంలో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానానికి స్థానిక లక్ష్మీనరసింహ బ్యాటరీ యజమాని సిలువేరు రీశ్వత్ కుమార్ మైక్ సెట్ ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సిల్వేరు రిశ్వత్ కుమార్ ను శాలువాతో సన్మానించారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త 19**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకొని హైదరాబాద్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి హాజరై శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించిన నాయకుడని, మున్ముందు మరిన్ని పదవులను అధిరోహించి ప్రజా సేవలో ఉండాలని కోరుకున్నారు.ఆయనకు శాలువాలు పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## దామోదర్ మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 19**



మండలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన దేశగాని దామోదర్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు నార్కట్‌పల్లి మాజి ఎంపిటిసి 3 పాశం శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు బెల్లి గణేష్,యాట సైదులు,దేశగాని వెంకన్న, వేణు,స్వామి, మల్లేష్ లతో కలిసి దామోదర్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన మృతి పట్ల తమ సంతాపాన్ని తెలిపి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

..జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ..

ఈ సంవత్సరం కాలంలో ఒకరికి ఉరి శిక్ష,

10 మందికి జీవిత ఖైదుతో పాటు వివిద కేసుల్లో మొత్తం 75 మందికి శిక్షలు విధింపు

నిందితులకు శిక్ష పదేవిధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు, సి.డి.ఓలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేత




**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జూలై 19** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయనీ ఇందుకు గాను ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని. కోర్టు అధికారులు, ప్రాసిక్యూటర్ల సమన్వయంతో న్యాయ సలహాలు ఆడిగి పని చేయలని అన్నారు. కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని చూచించారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాలా బాధ్యత ఉంటుందని చెప్పారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, తద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఈ సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా ఒక్కరికీ ఉరిశిక్ష పడగా 10 మందికి జీవిత ఖైదు వివిధ కేసులలో మొత్తం 75 మందికి శిక్షలు విధించడం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ప్రాసిక్యూటర్ లకు మరియు కోర్టు డ్యూటీ అధికారులకు జిల్లా యస్.పి అభిందినందించి ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,డి.సి.ఆర్బి డీఎస్పీ రవి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు శ్రీవాణి, అఖిల, జవహర్ లాల్, రంజిత్ కుమార్,డిసిఆర్బి సిఐ శ్రీను నాయక్, యస్.ఐ వెంకట్ రెడ్డి,కోర్టు డ్యూటీ లైజెనింగ్ ఆఫీసర్ నరేందర్,కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

## ఎస్ ఆర్ పాఠశాలలో ఘనంగా బోనాలు

*నల్లగొండ, ప్రభాతవార్త జులై 19 :*



రాష్ట్రంలో ఆషాడ మాసం పురస్కరించుకొని జరుగుతున్న లష్కర్ బోనాల సందర్బంగా నల్లగొండ పట్టణం, చర్లపల్లిలోని ఎస్ ఆర్ విద్యా సంస్థల్లో శనివారం ముందస్తుగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినులు బోనం ఎత్తుకొని ప్రదర్శన చేసారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చారు. విద్యార్థుల పోతరాజు వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పాఠశాల జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర సంప్రదాయం, ఆచారాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూప ఏఓ సరితారెడ్డి, ఉపాధ్యాయినులు, ఉపాద్యయేతర సిబ్బంది మరియు విద్యార్థులు హాజరయ్యారు.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్



**నల్గొండ. ప్రభాతవార్త. జూలై 19** శనివారం ఆయన నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో నల్గొండ నియోజకవర్గ పరిధిలోని లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, అలాంటిది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇస్తున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రేషన్ కార్డులు రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని చెప్పారు. కార్యక్రమానికి హాజరైన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు . సన్న బియ్యం దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు రాని వారందరూ రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇది నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా నల్గొండ నియోజకవర్గంలో శనివారం వరకు 10,001 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది. అంతేకాక 12733 మందిని రేషన్ కార్డులలో నమోదు చేయడం జరిగింది. కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం కింద 204 మందికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనమహోత్సవం కింద ఎమ్మెల్సీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆర్డీవో, సిబ్బందితో సహా ఆర్ డి ఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చందంపేట మండలంలో మూగబోయిన పాఠశాలలు

**చందంపేట ప్రభాతవార్త**



**19** నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని మొత్తం పాఠశాలలు 55 పాఠశాలలు ఉండగా నాలుగు ప్రాథమిక కొన్నంత పాఠశాలలు రెండు ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో 49 ప్రాథమిక పాఠశాల ఉన్నాయి ఇందులో 45 కి పైగా ఏకో ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్నట్లు తెలిపారు అవి మూతపడ్డాయని అనే సమాచారంతో మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నల్గొండ జిల్లా శాఖ కమిటీ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ బృందం మండలంలోని పాఠశాలలన్నీ గ్రామాలను తండాలను సందర్శించి వివరాలను సేకరించింది ఎంపిపిఎస్ పొగిళ్ల పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా ఒకే ఒక ఉపాధ్యాయుడు 42 మంది విద్యార్థులు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్య అభ్యసిస్తున్న ఆ పాఠశాల విద్యాశాఖ ఉన్నంత అధికారులు జిల్లా కలెక్టర్ 2025 లో కొత్త నియమ ఇంకాలు చేపట్టి కౌన్సిలింగ్ లో ఈ పాఠశాలకు ఉపాధ్యాయులు కేటాయించలేదు మండలంలోని గిరిజన గుడాలు/ తండాలు ఆరు మూల గ్రామాలో గల పాఠశాలలో ఏకో ఉపాధ్యాయులు ఉండటం వలన పాఠశాలకు తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో విద్యార్థులను పంపలేక పోతున్నారు దానివల్ల తండాలలో గుడాలలో పాఠశాలలు మూతపడ్డాయి మారుమూలన ఉండడంతోగ్రామాలు ఉండడంతో అధికారులు పర్యవేక్షణ లోపించటం వలన ఉపాధ్యాయులు ఇష్ట రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి తన అధికారికంగా ఉన్న సెలవుల కన్నా ఎక్కువ వాడుకోవడం పాఠశాలలో మోలిక సదుపాయాలు లేకపోవడం అలాగే రైతులకు పంటలు సరిగా పండక పోవడం వలసలు వెళ్లడం మూలంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య గణనీయంగా పడిపోయి మూతపడుతున్నాయని మానవ హక్కుల కమిటీ నిర్ధారణలో తేలింది రేకులవల్యం నేరుట్ల తండా చౌటుట్ల తండా సర్కిల్ తండా బుడ్డోని తండా రేగుల గడ్డ నల్లచెలముల తోపాటు 40 పాఠశాలలపైగా మూతపడ్డాయి అధికారులు రాజకీయ నాయకులు వద్ద పైరవులు చేయించుకొని తమకు అనుకూలమైన ప్రాంతాలలో ఉన్న పాఠశాలలో కు వెళ్లడం మూలన గిరిజన తండాలలోని విద్యార్థులకు చదువుకు దూరమై అవుతున్నారు కావున ఇప్పటికైనా విద్యా హక్కుల చట్టం ప్రకారం తరగతి ఒక ఉపాధ్యాయుని మోలిక సదుపాయాలను కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఈ నిర్ధారణ కమిటీలో మానహక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చందావత్ రాజు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు వీరస్వామి ఉప అధ్యక్షులు గురవయ్య ఎల్ మధు వెంకటరమణ గార్లు ఈ సురేందర్ ప్రజా నాయకులు పాల్గొన్నారు

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవం

మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య



**నల్గొండ టౌన్ జూలై19, ప్రభాత వార్త:** ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవాన్ని శనివారం స్థానిక ఆర్యవైశ్య జిల్లా సంఘం భవనంలో మహిళలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాసవి మాత అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన వందలాదిమంది మహిళలకు తంబోలా గేమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం సామూహికంగా చెట్ల నుండి గోరింటాకును తీసుకువచ్చి, గౌరీ దేవి ముందు ఉంచి శాస్త్రక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరీ పూజ అనంతరం సంప్రదాయ బద్ధంగా గోరింటాకు నూరి, చేతులపై రకరకాల డిజైన్లలో పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ.. ఏ శుభకార్యం జరిగినా గోరింటాకు ను పెట్టుకోకుండా మహిళలు శుభకార్యాలు మొదలు పెట్టరని అన్నారు. గోరింటాకు వల్ల ఎన్నో ఆరోగ్యపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని, గోరింటాకు చేతులకు పెట్టుకోవడం వల్ల శరీరంలో వేడి తగ్గుతుందని చెప్పారు. అందరం కలిసికట్టుగా ఉండి గోరింటాకు పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే మహిళలకు మానసికంగా ఎంతో ఊరట కలుగుతుందని చెప్పారు. ఆషాడ మాసంలో మహిళలందరూ గోరింటాకు పెట్టుకోవడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తుందని, అదే ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన , మహిళలు కాసం శోభారాణి, బండారు జ్యోతి, వనమా పద్మ,కొమిరిశెట్టి రమాదేవి ,గుబ్బ లీలా రాణి, పెట్నకోట హరిత తదితరులున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

*నల్గొండ రూరల్ మండలం జూలై 19, ప్రభాత వార్త:*

నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామ పంచాయతీకి చెందిన పలువురికి కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. గ్రామానికి చెందిన సుంకరి సుజాత కు రూ.1,00,116 వేల రూపాయలు, కొప్పు నరసమ్మ కు రూ.1,00,116 వేల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం నల్గొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో గ్రామ మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్ బాబా చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, సంక్షేమ ఫలాలు పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పు వెంకన్న తదితరులున్నారు.



# ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి



**ఆలేరు జులై 19 ప్రభాతవార్త**

ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు శనివారం ఆలేరు మండల కేంద్రంలోని వై.ఎస్.ఎన్ గార్డెన్ లో యుద్ధ ప్రాతిపదికన ఆలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రకటించాలని రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అనేక పోరాటాల చరిత్ర కలిగిన ఆలేరు లోని అన్ని రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలు, విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు అందరూ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధించుకోవడం కోసం జరిగే పోరాటంలో పాల్గొనాలని,1952లో ఏర్పడిన ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చేయడంలో పాలకుల నిరక్ష ్యం కారణంగా వెనుకబడిపోయిందని అభివృద్ధి కోసం అందరము ఐక్యంగా పోరాడాలని ఆయన కోరారు. ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని జూలై 22న ఆలేరులో జరుగు బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు. పాలకులకు కనువిప్పు కావాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ సాధించాలంటే బలమైన ఉద్యమాలను నిర్వహించాలని అందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.సమరశీల పోరాటాల ద్వారానే రెవెన్యూ డివిజన్ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట సాధన కమిటీ నాయకులు కల్లెపు అడివయ్య,మంగ నరసింహులు, కేమిడి ఉప్పలయ్య, పుట్ట మల్లేష్, ఎండి సలీం, మొరిగాడి వెంకటేష్, పద్మశ్రీ సుదర్శన్, వంగ రవి, పూల నాగయ్య, మురిగాడి రమేష్, బొమ్మకంటి బాలరాజు, గడ్డం మంకయ్య, చౌడబోయిన కనకయ్య, సొల్లేటి ప్రకాష్, అయిత నాగయ్య, ఆడెపు బాలస్వామి, పాత్రికేయులు ఎలుగల కుమారస్వామి, బేతి రాములు, జల్లి నరసింహులు, ఎంఏ ఇక్బాల్, వడ్డేమాన్ బాలరాజు, పసుపుల నర్సింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సముద్రాల సత్యం, బ్రహ్మాచారి, కృష్ణ సాయి, పద్మశాలి సంఘం నాయకులు బింగి నరసింహులు, క్లాత్ అసోసియేషన్ నాయకులు బేతి కృష్ణ హరి, మొరిగాడి మహేష్, ఎం.డీ. కుర్షిత్ పాష, ఘనగాని రాము గౌడ్, ఆంజనేయులు,తమ్మిడి అంజయ్య, బుషే శ్రీశైలం, కృష్ణ, ఘనగాని మల్లేష్, నమిలే అంజిబాబు తదితరులు పాల్గొన్నారు

# అమరుల త్యాగాలు వృధా కావు : జూలకంటి

## సిపిఎం సీనియర్ నాయకులు రాచమల్ల రామస్వామి మృతి





**గరిడేపల్లి, జూలై 19, ప్రభాతవార్త :**

అమరుల త్యాగాలు వృధా కావని, నిజాయితీతో మంచి ఆశయంతో ప్రజాసేవ చేసిన నాయకులను ఈ చరిత్ర ఎన్నడూ మరవదని సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాయినిగూడెం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి శనివారం మృతి చెందారు. రామస్వామి మృతి పట్ల సంతాపం ప్రకటించి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అశ్రునయనాల మధ్య ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి రాచమల్ల రామస్వామి ఎనలేని సేవ అందించారని, పార్టీ ఈ ప్రాంతంలో ఒక పెద్ద దిక్కును కోల్పోయిందని ఆయన తెలిపారు. రామస్వామి ప్రజా సమస్యల పట్ల వెంటనే స్పందించే నాయకుడని, కేవలం పెత్తనం చేయడం కోసం కాకుండా ప్రజలకు, సమాజానికి అంకిత భావంతో పనిచేయడం ఆయన ప్రధాన లక్షణమని పేర్కొన్నారు. చివరి వరకు ఎర్రజెండాను నమ్ముకుని ప్రజలకు సేవలు అందించడమే కాక ఎర్రజెండా అభివృద్ధికి సహకారాన్ని అందించారని తెలిపారు. రామస్వామి రాయినిగూడెం గ్రామ సర్పంచ్ గా రెండుసార్లు పనిచేశారని, 1981 నుండి 1988 వరకు, 1995 నుంచి 2000 వరకు ఆయన రాయినిగూడెం ఉమ్మడి గ్రామపంచాయతీకి సర్పంచిగా సేవలందించారని తెలిపారు. అంతేకాక సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా, గొర్ల, మేకల పెంపకం దార్ల సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సభ్యులుగా ఆయన పనిచేశారని తెలిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామస్వామి ఇంత త్వరగా ప్రజలందరికీ దూరమవుతారని తాను ఊహించలేదన్నారు. ప్రజలందరికీ న్యాయం చేసేది ఎర్రజెండా అని బలంగా నమ్మే వ్యక్తుల్లో ఆయన ఒకరని అభిప్రాయపడ్డారు. ప్రకృతి సంపదంత అందరికీ అందాలనే ఎర్ర జెండా సిద్ధాంతాన్ని ఆయన ముందుకు తీసుకెళ్లాడని తెలిపారు. పేద ప్రజలందరికీ కడుపునిండా తిండి, ఒంటినిండా బట్ట, ఉండటానికి ఇల్లు, బ్రతికేందుకు స్వేచ్ఛ, ఉపాధి, చదువు అందించే లక్ష ్యం ఉన్న ఒకే ఒక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆ ఎజెండాతోనే ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమానికి రామస్వామి సేవలందించారని తెలిపారు. ప్రకృతి ఇచ్చిన సంపద కొద్ది మంది మాత్రమే అనుభవించి మెజారిటీ ప్రజలు ఇబ్బందులు పడవద్దనే లక్ష ్యంతో ఎర్రజెండా ఉద్యమం నేటికీ ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. ప్రపంచంలో అధికారంలో ఉన్న ప్రాంతంలో ఎర్రజెండా వీటన్నిటిని అక్కడ అమలు చేస్తుందని ఆయన తెలిపారు. నిజాయితీ, మంచి ఆశయం కోసం పనిచేసే అతి కొద్ది మంది నాయకుల్లో రాచమల్ల రామస్వామి ఒకరని ఆయన కొనియాడారు. ఎంతోకాలంగా ఎర్రజెండా కోసం పనిచేస్తున్న రామస్వామి ఎన్నో నిర్బంధాలను, దాడులను ఎదుర్కొని భయపడకుండా ఎర్రజెండా కోసం పనిచేస్తూ ప్రజల కోసం అంకిత భావంతో సేవలు అందించారని తెలిపారు. ఎంతో విశ్వాసంతో ఎర్రజెండాను నమ్ముకుని ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని సేవ అందించి ఎర్రజెండా చరిత్ర పుటలలో తనకంటూ ఒక పేజీని ఏర్పాటు చేసుకున్న రామస్వామి మృతి ఈ ప్రాంత ఉద్యమానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. రామస్వామి ఆశయాలను సాధించిన రోజే ఆయనకు ఘనమైన నివాళి అందించినట్లు అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన సాధన కోసం ప్రతి ఒక్క కమ్యూనిస్టు అంకిత భావంతో పనిచేయాలని ఆయన కోరారు. అనంతరం రాజకీయాలకతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజల మధ్య రామస్వామి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోశెట్టి యాదగిరిరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు నాగర పాండు, ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, షేక్ యాకూబ్, అనంత ప్రకాష్ ఒట్టేపు సైదులు దుగ్గి బ్రహ్మం, పోసపోయిన హుస్సేన్, బాలు నాయక్, శ్రీను, శీలం శ్రీను, తుమ్మల సైదులు, దోసపాటి భిక్షం, దోస పాటి సుధాకర్, బొల్లేపల్లి శ్రీనివాస్, మండవ సైదులు, పాశం వెంకటనారాయణ తో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సిపిఎం పార్టీ మండల నాయకులు, ప్రజలు, కుటుంబ సభ్యులు

# వైభవంగా శ్రీవేంకటేశ్వరుని పల్లకీ సేవలు

**మేళ్లచెరువు జూలై 19 ప్రభాతవార్త**





శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శనివారం పల్లకీసేవలు, పంచామృత అభిషేకములు, సహస్ర నామఅర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పలు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్ర మాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, వాసుదేవా చార్యులు,బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనా రాయణ,వామదేవ శివాచార్య, పవన్‌కుమా రాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణె దేశ సౌభాగ్యం



**నేరేడుచర్ల జూలై 19 ప్రభాతవార్త**

మహిళల కు రక్షణ లభించినప్పుడే దేశం సౌభాగ్యంగా ఉంటుందనిఇంపాక్ట్ ట్రైనర్, బాల సురక్ష వాలంటీర్ వీరవల్లి శ్రీలత పేర్కొన్నారు. శనివారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు నుండి పదవ తరగతి చదువుతున్న బాలికలకు సేఫ్ టచ్ అండ్, అన్ సేఫ్ టచ్ పై అవగాహన తరగతులు నిర్వహించారు నేటి సమాజంలో బాలికలపై లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని తనను తాము కాపాడుకోవడం కొరకు మెళుకువలు నేర్పించారు. బాలికలను ఎక్కడ తాకితే సేఫ్.ఎక్కడ తాకితే అన్ సేఫ్ ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు.బాలికలకు ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పుడు బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి రక్షణ పొందాలన్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మహిళా ఉపాధ్యాయులు సరస్వతి, అశ్రున్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై ప్రజా వేదిక



**గరిడేపల్లి, జూలై 19, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన గరిడేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. 2024 2025 సంవత్సరానికి గాను చేసిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీని నిర్వహించారు. ఈనెల 5వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమంలో సేకరించిన నివేదికను ప్రజావేదికలో వినిపించారు. మండలంలో 2024 2025 సంవత్సరానికి గాను ఉపాధి పనుల కోసం 8 కోట్ల 94 లక్షల 39వేల 833 రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని ప్రజా వేదికలో తెలిపారు. వీటిలో కూలీలకు 8 కోట్ల 38 లక్షల 88వేల యాభై ఆరు రూపాయలను కేటాయించగా, 55 లక్షల 51 వేల 777 రూపాయలను మెటీరియల్ కోసం కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులకు సంబంధించిన ఖర్చులపై సామాజిక తనిఖీ బృందం అన్ని గ్రామాలలో పర్యటించి పూర్తి వివరాలను సేకరించి ప్రజావేదికలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపాధి పనులను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సి ఈ ఓ శిరీష, మండల ప్రత్యేక అధికారి శ్యాం ప్రసాద్, ఎం డి ఓ సరోజ, మండల పంచాయతీ అధికారి ఇబ్రహీం, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశ రాణి, ఏ పీ ఓ సురేష్, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధన కోసం కృషి చేయాలి

**నేరేడుచర్ల జూలై 19 ప్రభాతవార్త**




విద్యార్థులు లక్ష ్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని మోటివేషనల్ స్పీకర్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు, ఆయన శనివారంనేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 వ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లక్ష ్యం సాధించేందుకు నిర్వహించిన అవగాహన సదస్సు లో మాట్లాడుతు విద్యార్థులకి భవిషత్ లో లక్ష్యాన్ని ఎలా సాధించాలి, సాధించడానికిమార్గాలు గురించి విద్యార్థులకి అవగాహన కల్పించారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు, ఈ అవగాహన సదస్సుకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షత వహించగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ శ్రీనివాస్ రావు , స్కూల్ అసిస్టెంట్ సిరికొండ అనిల్ ,ఉపాధ్యాయులు రాఘవ రెడ్డి వెంకటేశ్వర్లు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నిబంధనల మేరకు మీసేవలు అందించాలి

*మిర్యాలగూడ. జూలై 19 ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనల మేరకు మీ సేవా కేంద్రాల నిర్వాహకులు పౌర సేవలు అందించాలని మీ సేవా కేంద్రాల జిల్లా అధికారి దుర్గారావు అన్నారు. శనివారం మిర్యాలగూడలో ఆధార్, మీ సేవ కేంద్రాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. పౌర సేవలు అందించడంలో మీ కేంద్రాల పని తీరు బాగున్నప్పటికి ఇంకా మెరుగు పర్చు కోవాలన్నారు. అన్ని మీ సేవ, ఆధార్ నమోదు కేంద్రాలలో సిటిజెన్ చార్ట్ అమలు చేయడంతో పాటు నిర్ధరిత ఫీజులు వసూలు చేయాలని కోరారు.



## వృద్ధులను ఆదరించడం సామాజిక బాధ్యత

*మిర్యాలగూడ. జులై 19 ప్రభాతవార్త*

వయో వృద్ధులను ఆదరించడం సామాజిక బాధ్యత అని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత అన్నారు. శనివారం మిర్యాలగూడ మండ లం అవంతిపురం గురు సాయి వృద్ధాశ్రమం, బాపూజీ నగర్ సంరక్ష ఓల్డేజ్ హోమ్ లను ఆమె సందర్శించి మాట్లాడారు. వృద్ధులకు సేవ చేయడం గొప్ప అవకాశం అని ఆశ్రమాల నిర్వాహకులు వారికి సరిపడ మౌలిక వసతులు కల్పించాలని కోరారు. భోజనశాల, మంచి నీరు, పరిశుభ్రమైన గదులు, టాయిలెట్స్ వసతులను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరం అయిన మెడిసిన్, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచి అత్యవసర వేళల్లో సమీప



పీహెచ్ సీ డాక్టర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమం లో సూపర్వైజర్ రాధిక బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, ఆశ్రమ నిర్వాహకులు మోహన్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.




## జిస్ట్రేషన్ లలో పారదర్శకత పాటించాలి

*మిర్యాలగూడ. జులై 19 ప్రభాతవార్త*



రిజిస్ట్రేషన్ నిర్వహించడంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది పారదర్శకత పాటించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆదేశించారు. శనివారం మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ రికార్డు గదిని రికార్డులు పరిశీలించారు. నిబంధనల మేరకు భూముల రిజస్ట్రీ చేపట్టాలని, ప్రద ానంగా ప్రభుత్వ ఎన్నెస్పీ వివాదాస్పద భూములు రిజిస్ట్రేషన్ చేయుటలో సంబంధిత శాఖల నుండి ఖచ్చితంగా ఎన్ ఓ సీ తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రిజిస్ట్రేషన్ కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలిగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ బి.బలరాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*మిర్యాలగూడ జూలై 19 ప్రభాతవార్త*

మండలం యాదగిరి పల్లి గ్రామంలో కొత్త సబ్ స్టేషన్ కు వచ్చే 33 కేవీ లైన్ ఎరెక్షన్, కొత్త గా ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ ఎరెక్షన్ పనులు ఈనెల 20 (ఆదివారం) రోజున చేస్తున్నందున 8 గంటలు విద్యుత్ కోత ఉంటుందని మిర్యాలగూడ రూరల్ ఏఈ.అమర్ సింగ్ నాయక్ తెలిపారు. ఇండస్ట్రియల్ 2ఖ ఫీడర్ పరిధిలో అన్ని మిల్లులకు ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపి వేసున్నట్లు తెలిపారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరారు.

## ఇసుక డంప్ లు సీజ్

*మద్దిరాల /జులై 19:ప్రభాతవార్త:*



మండల పరిధిలోనిపీర్య తండా మామిండ్లమడవ గ్రామం నందు గల భూక్యా వీరన్న పొలం వద్ద 12 ట్రిప్పుల ఇసుక డంపు అజ్మీర తేజ పొలం దగ్గర 08 ట్రిప్ లు ఇసుక ్నడపు, అజ్మీర భద్రు ఇంటి ఆవరణలో గల సుమారు 20 ట్రిప్పుల ఇసుక ్నడపు లను ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసినందున పోలీస్ సిబ్బంది, రెవెన్యూ మండల అదనపు గిరిదవర్ వహీద్ లు కలిసి ఇసుక డంప్ లను సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరన్న తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసిన అక్రమంగా నిల్వచేసిన చట్టం ప్రకారం చర్య తీసుకుంటామని అన్నారు

## రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

*సూర్యాపేట టౌన్, జులై 19, ప్రభాతవార్త:*




విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని ఈనెల 23న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి లు పిలుపునిచ్చారు. శనివారం విద్యాసంస్థల కూడలి 60 అడుగుల రోడ్డులో బంద్ విజయవంతం చేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు సొంతభవనాలను నిర్మించాలని తదితర డిమాండ్లతో ఈ బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్ కు విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యూ నాయకులు పులుసు శ్రవణ్ కుమార్ , శివ, పిడమర్తి భరత్, అశోక్, అజయ్, వేణు గోపాల్, లెనిన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల దరఖాస్తులకు ఆహ్వానం

*మిర్యాలగూడ. జులై 19 ప్రభాతవార్త*

పట్టణం లోనికె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 20252026 విద్యాసంవత్సరంలో తెలుగు (1), ఆంగ్లం (1), రసాయన శాస్త్రం (1), జంతుశాస్త్రం (1), కంప్యూటర్ సైన్స్ (1), కామర్స్ (1) బోధించడానికి గాను గెస్ట్ లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జక్ట్ పీజీ డిగ్రీ లో జనరల్, ఓబిసి అభ్యర్థులు 55 శాతం, ఎస్.సి, ఎస్.టి అభ్యర్థులు 50శాతం మార్కులు కలిగి ఉన్నవారు ఈ నెల (జూలై) 24 వ తేదీ సాయంత్రం 4.00 గం. లోపు కళాశాల కార్యాలయంలో స్వయంగా సమర్పించాలని కోరారు. పిహెచ్.డి, నెట్, సెట్ ఉన్న అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని, నియామకం కమీషనర్, కాలేజియేట్ ఎద్యుకేషన్, హైదరాబాద్ వారి నిబంధనలను అనుసరించి జరుగుతుందన్నారు.

## ఘనంగా బోనాల వేడుకలు

*మిర్యాలగూడ.జూలై 19 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణ సీతారాంపురం లో గల శ్రీ వాగ్దేవి పాఠశాలలో శనివారం తెలంగాణ ప్రతీక బోనాల వేడుకలనుఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సోమగాని శ్రీను భవ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే బోనాల పండుగను నిర్వహించడం ద్వారా ప్రజలు. కుటుంబాలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, శ్రేయస్సు కలగాలని కోరుకుంటారన్నారు. పిల్లకు మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన కలిగించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యార్థులకు,తల్లిదండ్రులకు బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు డాన్స్ మాస్టర్ వెంకట్ సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులు పోతరాజుల వేషాధారణతో అంగరంగ వైభవంగా కోలాహలతో పాఠశాల ఆవరణం కేరింతలతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడవల్లి నాగరాజు, చీదెళ్ల మాణిక్యం, ఉపాధ్యాయులు సుష్మ, కిషోర్, వాణి పద్మ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన మద్దతునిస్తుంది రేగట్టె దినేష్ ఫౌండేషన్



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 19*

విద్యతోనే సమాజం మారుతుంది, అటువంటి విద్యనభ్యసించే విద్యార్థులకు బలమైన మద్దతునిస్తుంది రేగట్టె ఫౌండేషన్ అని అన్నారు జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ మాజి అధ్యక్షుడు రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన కుమారుడు రేగట్టే దినేష్ రెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా చెరువుగట్టు గ్రామంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు గ్రామ సమాజంపై ప్రత్యేక ప్రభావాన్ని చూపించాయి. రేగట్టే దినేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల



విద్యార్థులకు,నోట్ పుస్తకాలు, బ్యాగులు,పెన్నులు అందజేయడం ద్వారా విద్యకు ప్రోత్సాహం కల్పిం చారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు,నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్ట మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ "సేవలోనే శాశ్వతత ఉంది. నా కుమారుడు దినేష్ ఆశయాల ప్రకారం విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రతి ఏడూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. విద్య వల్ల సమాజ మారుతుంది. పిల్లలు చదివి మంచి పౌరులు కావాలన్నదే మా లక్ష్యం" అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో విద్యపై చైతన్యం, సేవా భావన, సామాజిక బాధ్యతల పట్ల అవగాహన పెరిగింది. చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో మంచి విలువలు, ప్రేరణ కలిగించే విధంగా ఈ సేవా కార్యక్రమం మారింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మల్గరమణ బాలకృష్ణ,బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంకల సతీష్ ,నకరేకల్ నియోజకవర్గం అధ్యక్షుడు మోటే లక్ష్మణ్,మాజీ వార్డ్ సభ్యులు దాసోజు కోటి ,యనమల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య ఎన్నికల విధానం అవగాహన అవసరం

*హుజూర్ నగర్ టౌన్, జూలై 19, (ప్రభాతవార్త) :*

విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు ఎన్నికల విధానం పై అవగాహన అవసరమని మండల నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో గల ఎండీఆర్ హైస్కూల్ నందు శనివారం స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ మోడల్ క్యాబినెట్ ఎన్నికల్లో 3 వ తరగతి నుంచి 10 తరగతి విద్యార్థులందరూ ఓటర్లుగా ఓటు హక్కు వినియోగించుకోగా పోటీ చేసే అభ్యర్థులుగా 8, 9వ తరగతి విద్యార్థులను నాయకత్వంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక ప్రభుత్వ పాలన విషయాల మీద అవగాహన అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ విద్యాసంస్థ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, ఎన్నికలలో అతిథులుగా పాల్గొని ఈ స్టూడెంట్ ఎలక్షన్లు ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని దాని కొరకు ఇప్పటినుంచే ఒక ప్రణాళిక నిర్వహించాలని మన దేశం ఎన్నికల ద్వారా అనగా ప్రజాస్వామ్యం ద్వారా పరిపాలించబడుతుందని విద్యార్థులకు తెలియజేస్తున్న ఎండీఆర్ హై స్కూల్ యాజమాన్యానికి ఉపాధ్యాయులకు అలాగే విద్యార్థిని విద్యార్థులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి గారు సభ ముఖంగా పేర్కొన్నారు అలాగే ఎం డి ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మే రెడ్డి దామోదర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సభను ఉద్దేశించి పేర్కొన్నారు ఎం డి ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా విద్యాసంస్థలందు స్టూడెంట్ ఎలక్షన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఎందుకంటే విద్యార్థులను దేశ భవిష్యత్తు నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించే విధంగా తయారు చేయడం మా పాఠశాల బాధ్యతగా స్వీకరిస్తాము సభను ఉద్దేశించి ఏవో నర్సిరెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిని సాధించాలని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ గా ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డి వ్యవహరించగా ప్రిసైడింగ్ ఆఫీసర్గా బానోతు రమేష్ వ్యవ హరించారు. ఈ కార్యక్ర మంలో ఎన్నికల అధికారులుగా వెంకట్ రెడ్డి , శ్రీను , నరసింహా రావు, కృష్ణ, చినబాబు, భద్రాద్రి బాబు మోయిన్, సైదులు, మమ త, సారిక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## గుండాలమ్మ దేవాలయంలో గోరింటాకు పండుగ

*గరిడేపల్లి జూలై 19, (ప్రభాతవార్త) :*

గరిడేపల్లిలోని గుండాలమ్మ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా కడియం పుష్ప ఆధ్వర్యంలో మహిళలు గోరింటాకు పండగను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ రకాల వంటకాలతో నైవేద్యం సమర్పించారు. అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసంలో గోరింటాకు పండుగను నిర్వహించుకోవటం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆలయంలో మహిళలు గోరింటాకును తీసుకొచ్చి రోలు బండను ఉపయోగించి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించి గోరింటాకు ఆకులను నూరి దానిని మహిళలు ఒకరికొకరు గోరింటాకును పెట్టుకున్నారు. ఆషాడ మాసంలో ఆడపిల్లలు మహిళలు గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయంగా వస్తుంది. అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైన గోరింటాకు ఆలయంలో పెట్టుకోవడం ద్వారా అమ్మవారి ఆశీస్సులు పొందవచ్చని మహిళలు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య రాజకీయ రణభేరి సభ విజయవంతం చేయాలి

*హుజూర్ నగర్ టౌన్, జూలై 19, (ప్రభాతవార్త) :*

ఆగస్టు 3 న హైదరాబాదు లో జరుగుతున్న ఆర్య వైశ్య రాజకీ య రణభేరి సభను జయప్రదం చేయాలని వైశ్య వికాస వేదిక రణభేరి రథసారథి డాక్టర్ కాచం సత్య నారాయణ పిలుపునిచ్చా రు. సోమవారం పట్టణంలో ని కన్యకా పరమేశ్వరి సత్రం లో నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘ నాయకులతో వైశ్య రాజకీయ రణభేరి సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ రానున్న రోజుల లో రాజకీయంగా వైశ్యులు చైత న్యం కావాలని, రాష్ట్రంలో వైశ్య జనాభా కనుగుణంగా సీట్లు, ప్రభుత్వ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 3న ఆదివారం హైదరాబాదు లో జరిగే బహిరంగ సభలో ఆర్యవై శ్యులు వేలాదిగా తరలి వచ్చి విజయ వంతం చేయాలని కోరారు. రణభేరి పోస్టర్స్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు లు వెంపటి వెంకటేశ్వర రావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు ఒరుగంటి నరసింహారావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అ ధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసిం హారావు , గెల్లి విద్యాసాగర్, దాసా నాగేశ్వరావు, గరినే శ్రీధర్, వెంప టి మధు ,బచ్చు రామారా వు, మాజీ కౌన్సిలర్ ఒరుగంటి నాగే శ్వరరావు , పేరూరి అశోక్, పోలి శెట్టి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీని వాస్, వీరవెల్లి కొండలు ఒరుగం టి నరసింహారావు, వరగాని నాగ రాజు, నూనె నాగన్న, అనంత రాములు,శేఖర్, శ్రీనివాసు, గోపి చిరంజీవి, శ్రీను, శ్రీకాంత్, దయా కర్, పలు గ్రామాల ఆర్యవైశ్య లు పాల్గొన్నారు

## చేయూత పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయాలి



*నేరేడుచర్ల జూలై 19 (ప్రభాతవార్త)*

అగస్టు 13న హైదరాబాదులో జరిగే చేయూత పెన్షన్ దారుల మహాగర్జనను విజయవతం చేయాలని వికలాంగుల మక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చింత సతీస్ కోరారు శనివారం నేరేడుచర్ల పట్టణంలో ఎమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవెల్లి అరుణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ. 6వేలు ఫించన్ ఇవ్వాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు రూ.4వేల ఫించన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అగస్టు 13న హైదరాబాద్ లోని ఎల్ బి స్టేడియంలో నిర్వహించే మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పీరెల్లి బాబు, ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్, నాయకులు లక్ష్మణరావు, వెంకటయ్య, ప్రదీప్, గోపి, శివ, అబ్బాస్, వేణు, సతీష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## దొడ్డా నారాయణరావు జీవితం అందరికీ ఆదర్శం

*హుజూర్ నగర్ టౌన్, జూలై 19, (ప్రభాత వార్త)*



:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం యోధుడు దివంగత దొడ్డా నారాయణరావు జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటే శ్వర్లు లు అన్నారు. శనివారం పట్టణ సిపిఐ కార్యాలయంలో దివంగత కామ్రేడ్ దొడ్డ నారాయ ణ రావు చిత్రపటానికి పూలమా లలు వేసి నాయకులు నివాళుల ర్పించి మాట్లాడుతూ చిలుకూరు గ్రామపంచాయతీ కి 25 సంవ త్సరాలు సర్పంచిగా పనిచే యడంతోపాటు ఆదర్శ కమ్యూ నిస్టు నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారన్నారు. దొడ్డ నారాయణరావు పేద కు టుంబం లో జన్మించిన ఉన్నత గొప్ప కమ్యూనిస్టు ఆశయాలతో పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు జీవితాంతం పోరాడార న్నారు. ఈ కార్యక్ర మంలో సూర్యనారాయణ, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారా యణ, మామిడి వెంకయ్య, సో మగాని కృష్ణ, కందుల వెంకటే శ్వర్లు, ఇందిరాల వెంకటేశ్వర్లు, చెన్న గాని సైదు లు, జడ వెంక న్న, మామిడి నరసయ్య, పాను గుపాటి వాసుదేవరావు, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సమగ్ర యువజన విధానాన్ని ప్రకటించాలి

*హుజూర్ నగర్ టౌన్, జూలై 19, (ప్రభాత వార్త) :*

రాష్ట్ర ప్రభుత్వం యువజనుల సంక్షేమం కోసం సమగ్ర యువజ న విధానాన్ని ప్రకటించాలని జా తీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం 25 వ వార్డు యూత్ అధ్యక్షులుగా పిల్లి శివ, 28 వ వార్డు అధ్యక్షులుగా మేకల సైదయ్య ను, హుజూర్నగర్ పట్టణ బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శిగా రావినూతల ఇందిరమ్మ ను, పట్టణ మహిళా విభాగం 8వ వార్డు అధ్యక్షు రాలుగా శిరం శెట్టి కళావతిని నియమి స్తూ పట్టణం లోని బీసీ భవన్ లో ని యామక పత్రా లు అందజేశారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే యువతీ యువకుల భవిష్య త్తు కొరకు ప్రభుత్వాలు సరైన పథకా లు, శిక్షణ అందించ డం లేదని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం పేరుతో ప్రభు త్వం దరఖాస్తులు సేకరించి దాన్ని అమలు చేయడం మరి చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు గోవిందరావు, గూడెపు దీప, గడ్డం అంజి యా దవ్, చేపూరి నరసింహాచారి, కోలపాటి వెంకటేశ్వర్లు, కాలువ వెంకటేశ్వర్లు, ఒరుగంటి మధు, కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, గంజి శివ, ఎస్ కె హనీఫ్, కొత్తూ రి బ్రహ్మాచారి, బండి నాగేశ్వర రా వు వేముల అఖిల్, నిమ్మనగోటి శివకుమార్, సంగిశెట్టి వెంకటేశ్వ ర్లు, ముత్యం నాగమణి, కంచర్ల కుంట్ల లలిత, వెలిశెట్టి కుమారి సురభి వాణి,ముత్యం నాగరాజు జు, ప్రభు తదితరులు పాల్గొన్నా రు.




## ప్రకృతి వనంలో మొక్కల పెంపకం



*నేరేడుచర్ల జూలై 19 (ప్రభాతవార్త)*

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 48వ రోజు గురువారం స్థానిక ఆర్ టి సి బస్టాండ్ లోని ప్రకృతి వనంలో మొక్కలునాటారు,పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డులోని ప్రగతి స్కూల్ ఏరియా యందు తడి చెత్త పొడి చెత్త తో ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారి పై అవగాహన కల్పించారు,డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజల ను చైతన్య పర్చారు, పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, 12వ వార్డులోని ప్రగతి స్కూల్ ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు ,12వ వార్డులోని పాత రామాలయం ఏరియా యందు మురుగు కాల్వ పూడిక తీయడం జరిగింది 2వ వార్డులో శివాజీ నగర్ మరియు 6 వ వార్డులోని రామాపురం మెయిన్ రోడ్డు నందు, పిచ్చి మొక్కలు తొలగించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమభావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

## సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషించిన దొడ్డా



*నేరేడుచర్ల జూలై 19 (ప్రభాతవార్త)*

సామాజికసేవలోదొడ్డానారాయణరావు చురకైన పాత్ర పోషించారనిసిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. శనివారం నేరేడుచర్లలో స్వాతంత్రసమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూసుమారు 39 సంవత్స రాలుప్రజాప్రతినిధిగాఉన్నప్పటికీ ఏనాడు కూడా అవినీతికి తావులేని సపరిపాలన అందించేందుకు తన యావత్ జీవితం కృషి చేశారని కొనియాడారు కేవలం పార్టీ కార్యక్రమాలకి పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాలైన చదువు వెలుగు సారా వ్యతిరేక ఉద్యమం మద్యపాన వ్యతిరేక ఉద్యమాల్ని ముందుండి నడిపించి చిలుకూరుకు ఆంధ్రప్రదేశ్లోనే మొదటి బహుమతి వచ్చే విధంగా కృషి చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ కళమ్మ వాసు పాల్గొన్నారు

# రైల్వే శాఖ మంత్రి, కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

..ఆలేరు జులై 19 (ప్రభాతవార్త

కాజీపేట రైల్వే మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను పరిశీలించడానికి వెళుతున్న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, లు వెళ్తున్న సందర్భంగా శనివారం ఆలేరు రైల్వే స్టేషన్ లో మాజీ భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. .ఈ సందర్భంగా బీజేపీ నాయకులు జిల్లాకు సంబంధించిన వివిధ సమస్యలు, రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని మంజూరు చేయాలని, ఎంఎంటీఎస్



ఆలేరు వరకు పొడిగించాలని, ఎక్స్ప్రెస్ రైళ్లను ఆలేరులో నిలపాలని చేయాలని కేంద్ర రైల్వే మంత్రికి వినతి పత్రం అందజేశారు. రైల్వే మంత్రి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆలేరులో ఫుట్ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. ఇలా మీదుగాఎక్స్ప్రెస్ రైళ్లలో ఆయా స్టేషన్లో ఆపాలని నాయకులు కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు ఎక్స్ప్రెస్ రైలు ఒకదానికి యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పేరు పెట్టాలని కోరగా పరిశీలిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి భోగ శ్రీనివాస్, ఓ బి సీ కార్యదర్శి కమిటీ కారి కృష్ణ, బదుగు జహంగీర్, వెంకటేష్, నరేందర్, సృజన్, బైరి మహేందర్, ఉలోజు బ్రాహ్మాచారి, శంకర్,ఎగ్గిడి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు ప్రొసీడింగ్ లో పంపిణీ



రాజపేట, జూలై 19 (ప్రభాతవార్త

రాజాపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద శనివారం నూతన రేషన్ కార్డులు, అడిషన్ కార్డుల ప్రొసిడెంట్లను పంపిణీ చేశారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. రాయపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, నమిల కేదారి గౌడ్ ఆయా గ్రామాలలోని కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్త రేషన్ కార్డులు 750 మంది మంజూరి కాగా 2420 యూనిట్లు మంజూరి అయ్యాయని, ఒక వెయ్యి 530 అడిషన్ చేయగా 2442 యూనిట్లు మంజూరి అయ్యాయని మొత్తం 2288 రేషన్ కార్డులకు 4862 యూనిట్లు మంజూరు అయ్యాయని నమిల మహేందర్ గౌడ్ వివరించారు. మండలంలో 4862 మందికి 10 సంవత్సరాలుగా నిరీక్షిస్తున్న కలనెరవేరిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

## ఘనంగా బోనాల పండుగ, శివసత్తుల విన్యాసాలు



రాజాపేట, జూలై 19 (ప్రభాతవార్త

రాజాపేట లోని ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు బోనాల పండుగ, శివసత్తుల విన్యాసాలతో అలరించారు. ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం సహకారం అందించగా విద్యార్థులు సాంప్రదాయ చీరలను ధరించడంతోపాటు, బోనాలను సిద్ధం చేశారు. పలువురు విద్యార్థులు శివ సత్తుల విన్యాసాలు చేశారు. బోనాల ఊరేగింపు డప్పు చప్పులతో పాఠశాల ప్రాంతం మార్మోగింది. లష్కర్ బోనాలను తలపించేలా నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో అతి ముఖ్యమైన బోనాల పండుగ విశిష్టతను ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు వివరించారు.

## వనమహోత్సవం

రాజాపేట, జులై 19 (ప్రభాతవార్త

రఘునాథపురం ఉన్నత పాఠశాల సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ హై స్కూల్ లో శనివారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరూ ఏటా ఒక మొక్కను నాటి సంరక్షి ంచాలని కోరిన ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ శ్రీ సరస్వతి మాత విగ్రహం ముందు మొక్కను నాటారు. అదేవిధంగా విద్యార్థులు తమ తరగతుల ముందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వి. కేశవరామ కృష్ణ, కే. శ్రీనివాస చారి, కే. సత్యనారాయణ,ఎస్. వెంకటేశ్వర్లు,డి. జయ ప్రద, యం. సునీత, సుబ్బరాజు, బి. స్వప్న, వి.యాదయ్య, బాల కృష్ణ, జె.మోనిక, ఎన్. కృష్ణమూర్తి, టీ.మనీషా, యం. భవాని, పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట, జులై 19 (ప్రభాత వా ర్త

శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనిత దంపతులు దర్శించుకున్నారు. వీరితో పాటు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ మనవడు సర్వే పల్లి వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులు దర్శనం చేసుకున్నారు. ఆలయ ఈఓ ఎస్. వెంకట్రావ్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదాశీర్వచనం చేసిన వేద పండితులు, స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం ఆలయ అధికారులు డి ఈ ఓ దొర్బల భాస్కర్, ఏ ఈ ఓ రాజన్ బాబు, గజ్వేల్ రమేష్ బాబులు అందజేసారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్,శ్రీరామ్మూర్తి, బల్ల యాదేశ్, రఘునాథపురం అధ్యక్షులు రమేష్ తదితరులు స్థానికులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి.

..ఆలేరు జులై 19 (ప్రభాతవార్త



మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలని మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ అన్నారు. వన మహోత్సవం వేడుకలు పురస్కరించుకొని శనివారం నగర పురపాలక సంఘం 4 వ వార్డు లో మొక్కలు నాటారు. అనంతరం తడి చెత్త పొడి చెత్త వేరు చేయుటకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ జగన్,సిబ్బంది యాదగిరి, బాలసిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పంచెలు, ఉత్తరీయములు అందజేత



యాదగిరిగుట్ట, జులై 19 (ప్రభాతవార్త

యాదగిరిగుట్ట దేవస్థాన ముఖ్య పురోహితులు నాగరాజు శర్మ దంపతులు సంస్కృత పాఠశాల విద్యార్థులకు70 పంచెలు, మరియు 70 ఉత్తరీయములు శనివారం వితరణ చేసినారు. ఈ కార్యక్రమంలో నాగరాజు శర్మ, అయ్యప్ప ఆధ్యాత్మిక మాసపత్రిక ఎడిటర్ ఈశ్వర్ కుమార్ , ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో బోనాల ఉత్సవాలు



తుర్కపల్లి, జులై 19 (ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైనందిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థినిలు ,ఉపాధ్యాయురాలు బోనాలను తయారుచేసి అమ్మవారికి సమర్పించి ఘనంగా బోనాలను చేసి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ గౌడ్, డైరెక్టర్ ప్రతిమ, ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, శైలజ, లావణ్య, కల్పన, శిరీష, రామ లీల, స్వీటీ రెడ్డి ,నవనీత, కవిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## హెల్మెట్ తో ప్రయాణం సురక్షితం

యాదగిరిగుట్ట జులై 19 (ప్రభాతవార్త



యాదగిరిగుట్ట వైకుంఠ ద్వారం వద్ద శనివారం ద్విచక్ర వాహనదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్ హెల్మెట్ లను ఉచితంగా పంపిణీ చేశారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి వాహనదారుడు హెల్మెట్ పెట్టుకుని వాహనాన్ని నడపాలని సలహాలు సూచనలు చేసారు ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్ నాయుడు, రూరల్ సిఐ శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం ఎరుకల హేమేందర్ గౌడ్, బందారపు బిక్షపతి, పెళ్లిమెల్లి శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ సాయం.

యాదగిరిగుట్ట, జులై 19 (ప్రభాతవార్త



యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన ఎర్ర నరేందర్ కూతురు తనుష్క ఇటీవల ప్రమాదానికి గురికాగా శనివారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆర్థిక సాయం అందజేశారు.

## ి ఫ్రెండ్స్ ఫౌండేషన్ యూత్ సాయం

రాజాపేట, జులై 19 (ప్రభాతవార్త



రాజాపేట మండలం నెమిల గ్రామంలో నాగపురి సుక్కయ్య అనారోగ్యంతో వ ం ం ణ ి ం చ గా కుటుంబానికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ యూత్ సభ్యులు ఆర్థిక సహాయం చేసారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత పై హాస్టల్ విద్యార్థులకు అవగాహన

నూతనకల్.. జూలై 19 ప్రభాతవార్త..

మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతిగృహం, బాలుర వసతిగృహం, ఎస్సీ బాలుర వసతి గృహం ల యందు మండల ఆరోగ్యశాఖ అధికారులు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత పై శనివారం విద్యార్థులకు సిహెచ్ఓ చరణ్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమలు స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని ఉండి అవి కుట్టడం వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా వంటి వ్యాధులు సంభవిస్తాయని,అవి ఒకరి నుండి మరొకరికి కుట్టడం ద్వారా వ్యాపింపజేస్తాయని, వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన విరోచనాలు, బంక విరోచనాలు, కలరా వంటి రోగాలు ప్రభలే అవకాశం ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు



తీసుకోవాలని, కాచి చల్లార్చిన, పరిశుభ్రమైన నీటిని త్రాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు జ్యోతి, రాజు, అంజయ్య, హెచ్ఎ నగేష్, ఏఎన్ఎం జ్యోతి పుష్ప, ఆశా కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాగర్జన ను విజయవంతం చేయాలి

మోతె జూలై 19 ప్రభాత వార్త.



ఆగస్టు 13వ తేదీన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్వహించే వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, యం ఎస్ పిసూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ , యం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామాంజి మాదిగ అధ్యక్షత న జరిగిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజా సమస్యలపై తీసుకునే పోరాటాలకు సన్నద్ధం చేయడానికి నూతన యువకులతో ఈ కమిటీలను ఏర్పాటుచేసి వారందరిని భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు చేయూత పెన్షన్దారులందరికీ వెంటనే 2 వేలు నుండీ 4 వేలు,4 వేలు నుండీ 6 వేలు వరకు పెంచాలని మరియు కండరాల క్షీ ణిత బాధితులకు 15 వేల రూపాయలు పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోతె మండల ఇన్చార్జి బొడ్డు కుటుంబరావు మాదిగ బోర్ర మధు మాదిగ, దోసపాటి చిరంజీవి ,నూతన గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లేపల్లి సుందర్, గంట వీరబాబు, నమిలె గణేష్, చాట్ల ప్రభంజన్, కూరేపల్లి వెంకన్న, నవిల నరేష్, యాతాకుల ప్రభాకర్, దుబ్బ హమన్, మిడతలపల్లి ఉపేందర్, గుల్ల కృష్ణ. శంకర్, కాంపాటి జానయ్య , వెంపటి ఏడుకొండలు, తదితరులు,పాల్గొన్నారు,

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

తుంగతుర్తి . జులై 19. ప్రభాత వార్త.

ప్రభుత్వం అభివృద్ధియే ప్రధాన లక్ష ్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెంపటి లో అంగన్వాడి భవనానికి ,తుంగతుర్తిలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు .ప్రజల కోసం సన్న బియ్యం కార్యక్రమాన్ని జిల్లాలోని హుజూర్నగర్ లో ప్రారంభించారని, అలాగే రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరిలో ప్రారంభించారని అన్నారు. వెంపటి గ్రామానికి చెందిన సన్నాయిల వెంకటేష్ ఇటీవల గుండెపోటుతో మరణించగా ఇద్దరు చిన్నారులను ఓదార్చి వారికి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రజలకోసం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ రైతు భరోసా మహిళలకు ఉచిత బస్సు ,ప్రయాణం ఉచిత, విద్యుత్తు వంటి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. వెంపటిలో 12 లక్షల రూపాయల నిధులతో అంగన్వాడీ భవనం, తుంగతుర్తిలో 20 లక్షల రూపాయల నిధులతో గ్రామపంచాయతీ భవనం నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది కాబట్టి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని రావులపెల్లికి మార్చారు కానీ భవనం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వైద్య సిబ్బంది



ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనం మంజూరు చేయించి నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం ,ఎంపీడీవో శేషు కుమార్, పంచాయతీరాజ్ డిఇ లింగ నాయక్. ఏ ఈ మహేష్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, దాయం ఝాన్సీ ,యనగందుల సంజీవ ,రాంబాబు ,నాగరాజు ,అజయ్, వెంకన్న , జై బాపు జై భీమ్ సమిధన్ మండల కోఆర్డినేటర్ మాచర్లఅనిల్ కాస్ట్రో ,వీరబోయిన రాములు , కటకం వెంకటేశ్వర్లు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ పైన అవగాహన

.నాగారం జూలై 19 ప్రభాత వార్త

నాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ లో నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు శనివారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి భవాని ఉమెన్ అండ్ చైల్డ్ డిసేబుల్ అండ్ సీనియర్ సిటిజన్ డిపార్ట్మెంట్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ విచ్చేసి మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు డ్రగ్స్ కు బానిస అయిన వారు చదువులో వెనకంజలో ఉంటూ మానసిక రుగ్మతలకు గురవుతారన్నారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కె వి పి ఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి.



నాగారం జూలై 19 ప్రభాత వార్త

జిల్లా కేంద్రంలో జూలై 22,23,24, తేదీలలో జరిగే కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కే పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి పిలుపునిచ్చారు. శనివారం నాగారం మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ నాయకులు విద్యావంతులు శిక్షణ తరగతులలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.వెంకన్న షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త



## మహిళా సంఘాల చేయూత పై పరిశీలన

.నూతనకల్.. జూలై 19 ప్రభాతవార్త.



.మండల పరిధిలోని పెదనెమిల గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను, గ్రామంలో గల మహిళ పొదుపు సంఘాల వివరాలను, మహిళా అభివృద్ధికై ప్రభుత్వం అందిస్తున్న రుణాలపై మహిళలు పొందుతున్న ఉపాధిపై కేంద్ర ఉపాధి పనుల మానిటరింగ్ కమిటీ సభ్యులు సలీం కుమార్, సలేమూన్ లు శనివారం తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గ్రామంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశీలించారు.మహిళలను వారు పొందుతున్న ఉపాధిని,ఆర్థికంగా జరుగుతున్న అభివృద్ధిని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి సునీత గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులకు మేను ప్రకారం నాన్యమైన,పౌష్టిక భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు ఉమేష్, రమేష్, వెంకన్న, శ్రీనాథ్, వినోద, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం.

నాగారంజూలై 19 ప్రభాత వార్త



సంక్షేమ పథకాలకు రేషన్ కార్డ్ ప్రామాణికమని తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు రేషన్ కార్డుల ద్వారా సంక్షేమ పథకాలు పొందాలని సూచించారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం ప్రక్రియని ఇంకా ఎవరైనా రేషన్ కార్డులు రాని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షాహిని బేగం సీనియర్ అసిస్టెంట్ షఫీ పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్ డైరెక్టర్ అశోక్ రెడ్డి నాయకులు ఆకుల బుచ్చిబాబు తోడుసు లింగయ్య మోజబిక్షం డీలర్ల సంఘం మండల అధ్యక్షులు పాశం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూరియ ను సరసమైన ధరలకు విక్రయించాలని.జిల్లా వ్యవసాయ అధికారినాగారం జూలై 19 ప్రభాత వార్త ఎరువుల షాపుల యజమానులు యూరియాను సరసమైన ధరలకే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో ఫెర్టిలైజర్స్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ స్టాఫ్ రిజిస్టర్ ని తనిఖీ చేశారు. ప్రస్తుతం జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ఆయన వెంట వీడియో రమేష్ బాబు మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ ఎరువుల షాప్ ల డీలర్లు ఉపేంద్ర మల్లయ్య తదితరులు ఉన్నారు.

## యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

భువనగిరి రూరల్ జూలై 18 ప్రభాతవార్త

: భువనగిరి పట్టణ కేంద్రంలోని నవభారత్ డిగ్రీ పి.జి కళాశాలలో శనివారం హైదరాబాద్ కు చెందిన టాట స్ట్రైవ్ స్కిల్స్ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించగా భువనగిరి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి సుమారు 150 మంది పాల్గొన్నారు.ఈ క్యాంపస్ డ్రైవ్ లో భాగంగా టాటా స్ట్రైవ్, బజాజ్ క్యాపిటల్, ఐఐఎఫ్ఎల్, ఈప్రోసెస్, అపోలోఫార్మసీ, వావ్, టెక్స్ అకాడమీ కంపెనీల హెచ్ఆర్ లు హాజరై అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 48 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ యువత ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

*చౌటుప్పల్, జూలై 19 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం చౌటుప్పలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ అర్హులకు అన్ని రకాల పెన్షన్లు అందించాలన్నారు. రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. జులై 29న జరిగే సిపిఎం పార్టీ జిల్లా వర్క్‌షాపును జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా



వర్క్‌షాపు కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు ఎండి.పాషా, అవ్వారి రామేశ్వరీ, బండారు నర్సింహా, చీర్క సంజీవరెడ్డి, బత్తుల దాసు, చీరిక అలివేలు, ఆకుల ధర్మయ్య, బోయ ఆయదయ్య, పొట్ట శ్రీను, చీకూరి ఈదయ్య, తూర్పునూరి మల్లేశం, జంగయ్య, కొండె శ్రీశైలం, పాండు, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# రోటరీ క్లబ్ అధ్యక్షులుగా డా. సుమంత్ రెడ్డి

*భువనగిరి రూరల్ జూలై 18 ప్రభాతవార్త :*



రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ 202526 సం" రానికి గాను నిర్వహించిన ఇన్స్టాలేషన్ సెర్మనిలో అధ్యక్షులుగా పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి, కార్యదర్శిగా చిదురుకంటి సిద్ధిరాములు ఎన్నిక కాగా శనివారం రోటరీ గవర్నర్ సోమవరపు రాంప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమములో దాస జగదీశ్వర్ అసిస్టెంట్ గవర్నర్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ, కాకతీయ రిజియన్ ఎండి హనీఫ్ మెమన్, డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి, సద్ది వెంకటరెడ్డి, పకీరు కొండల్ రెడ్డి, బలిసిగురి యాదగిరి కోశాధికారి, భువనగిరి రోటరీ క్లబ్ మాజి అధ్యక్షులు, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వెల్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు, భువనగిరి పట్టణ ప్రముఖులు, రోటరీ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగు కార్యదర్శి బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్

*బీబీనగర్, జులై 19 ప్రభాతవార్త*



:మండలంలోని కొండమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి గా యావగాని వెంకటేష్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రావ ంపంచాయతీ నుండి బదిలీపై వచ్చి నేడు కొండమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధితుల స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శి అలివేలు ను కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. బాధ్యతలు స్వీకరించిన నూతన పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారికి సేవలను అందించనున్నట్లు తెలిపారు.

# మాంటిస్సోరి విద్య సంస్థలో ఘనంగా బోనాల పండగ

*.బీబీనగర్, జూలై 19 ప్రభాతవార్త*

కేంద్రంలోని మాంటిస్సోరి విద్య సంస్థలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థులచేత బోనాలు, పోతురాజు వేషధారణలో చిన్నారులు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లహరిచంద్ర మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పై అవగాహన కల్పించేందుకు మాంటిస్సోరి విద్యార్థులు మండల కేంద్రంలో బోనం ఎత్తుకొని చక్కటి సంప్రదాయ దుస్తులు ధరించి నృత్యం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

*ఆత్మకూరు(ఎం), జూలై 19 ప్రభాతవార్త:*



అర్హులైన జర్నలిస్టులందరికీ సీఎం రేవంత్ రెడ్డి ఇళ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆత్మకూరు మండల టీజేయూ అధ్యక్షులు గడ్డం నాగరాజు,గుర్రం మల్లేష్ భువనగిరి పట్టణ కేంద్రంలో మొహమ్మద్ షానూర్ బాబాను మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా గడ్డం నాగరాజు మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో వివిధ దిన పత్రికలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృష్టికి తెసుకెళ్లాలని కోరారు. ఆత్మకూరు మండల వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మొహమ్మద్ షానూర్ బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న , టీ జే యూ జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ , మొహమ్మద్ నబి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ లక్ష్యం

*భువనగిరి రూరల్ జూలై 18 ప్రభాతవార్త :*



పేద ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ లక్ష్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని అన్నారు. శనివారం భువనగిరి మండల పరిధిలోని గ్రామాలలో పర్యటించి శంకుస్థాపనలు చేశారు. అనంతారం గ్రామంలో హెచ్ఎండిఏ ద్వారా 40 లక్షలతో, అంగన్వాడి బిల్డింగ్ 12 లక్షలతో, ఎస్సీ సబ్ ప్లాన్ 5 లక్షలతో, ఈజీఎస్ పదిలక్షలతో,తాజ్పూర్ గ్రామంలో మొత్తం 42 లక్షలతో,హన్మాపురం గ్రామంలో మొత్తం 63 లక్షలతో మన్నేవారు పంపు గ్రామంలో కోటి 27 లక్షలతో, వనపర్తి గ్రామంలో 67 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, రైతులు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి వినతిని అందజేసిన పల్లపు దుర్గయ్య

*రామన్నపేట, జూలై 19 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో నారాయణాద్రి ఎక్స్ప్రెస్ రైలు ప్రయాణికుల సౌకర్యార్థం నిలుపాలని కోరుతూ శనివారం కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్విని వైష్ణవ్ ను బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లపు దుర్గయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతికి వెళ్లేందుకు భక్తులకు, హైదరాబాద్ కు వెళ్లే ఉద్యోగస్తులకు, విద్యార్థులకు ఈ ఎక్స్ప్రెస్ రైలు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, గత ఐదు సంవత్సరాల క్రితం కరోనా కాలంలో ఈ రైలును ఆపడం లేదని వెంటనే రామన్నపేట రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయాలని ఆయన కోరారు.




# మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలి

*చౌటుప్పల్, జూలై 19 ప్రభాతవార్త*



మహిళలు స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వాలంభన సాధించాలని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. వంద రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం 48వ రోజు పురపాలక సంఘం ఆవరణలో స్ట్రీట్ వెండర్స్ ఫుడ్ ఫెస్టివెల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటి వద్ద తయారు చేసిన అనేక రకాల తిను బండారాలు, తయారు చేసిన కుల వృత్తుల వస్తువులు, చేనేత వస్త్రాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన ప్రారంభించి తిలకించారు. నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, టిఎంసి కవిత, ఆర్‌పిలు, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

# గోవుల పట్టివేత

*చౌటుప్పల్, జూలై 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామంలో పెట్రోలింగ్ మొబైల్ వాహన పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా గోవులను హైద్రాబాద్‌కు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం ఇలా ఉంది. తుని సంతలో కొనుగోలు చేసిన 11 ఎద్దులను బహదూర్‌పురకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు వాహణ డ్రైవర్ వంగ సత్తిబాబును అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు ధర్యాప్తు జరుపుతన్నట్లు తెలిపారు.

# వర్షాలకు కూలిన భారీ వృక్షాలు

*చౌటుప్పల్, జూలై 19 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లో శనివారం కురిసిన భారీ వర్షానికి చౌటుప్పల్ నుంచి వలిగొండకు వెళ్లే రోడ్డులో రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షాలు ఈదురు గాలులకు నేలమట్టం అయ్యాయి. దీంతో భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో రాకపోకలు ఎక్కడిక్కడ పేరుకపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ ట్రాఫిక్, సివిల్ పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని వర్షాన్ని సైతం లెక్క చేయకుండా జెసిబి సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడియున్న భారీ వృక్షాలను తొలగించి రాకపోకలను సుగమం చేశారు.





## మోతె నూతన ఎస్సైగా అజయ్ కుమార్

*మోతె.. జులై 19 ప్రభాత వార్త.*




.మోతె ఎస్సైగా టి . అజయ్ కుమార్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ మండలంలోని ప్రజలందరికీ అందు బాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తానని తెలిపారు. ప్రాంత ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించబోమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతే కాకుండా ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి.

*మ్ఠొతె జులై 19 ప్రభాతవార్త..*



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ పీడీ సిద్ధార్థ తెలిపారు. శనివారం మండల పరిధిలోని విబలాపురంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇల్లు మంజూరయ్యాయో అధికారులని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 156 ఇళ్లు మంజూరు కాగా, 81 మార్కింగ్ చేయడం జరిగిందని, 63 బేస్ మెట్లు, 44 రూఫ్ లెవెల్, 19 స్లాబ్ లెవల్ నిర్మాణాలు జరిగాయని అధికారులు ఆయనకు వివరించారు. పనుల లెవల్ బట్టి బిల్లులు చెల్లించడం జరుగుతుందని ఆయన లబ్ధిదారులకు వివరించారు. లబ్ధిదారులు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఈ జబ్బర్, ఎంపీడీవో ఆంజనేయులు, ఏఈ నాగరత్నమ్మ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## న్యాయశాఖ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

*భువనగిరి రూరల్ జులై 18 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల నూతన సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకొని శనివారం ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు.నూతన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సి. నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాల యాదగిరి, అసోసియేట్ అధ్యక్షుడిగా బి. అశోక్ కుమార్, కోశాధికారిగా చంద్రిక, గౌరవ అధ్యక్షులుగా సి.హెచ్. జనార్ధన్ రెడ్డి, న్యాయ శాఖ ఉద్యోగులు వివిధ హోదాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ ప్రక్రియను రిటైర్డ్ సూపరింటెండెంట్ కె. వెంకట్ రెడ్డి నిర్వహించగా, తెలంగాణ రాష్ట్ర న్యాయ శాఖ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కె. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయ శాఖలో సేవలు నిర్వర్తించటం ఒక అదృష్టమని, ఎంతో క్రమశిక్షణతో న్యాయ శాఖ ఉద్యోగులు సమన్వయంతో సేవలు అందించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.నూతన అధ్యక్షులు మాట్లాడుతూ న్యాయ శాఖ ఉద్యోగులలో ఐక్యత పెంపొందిస్తామని, వారి సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఉద్యోగులు పాల్గొన్నారు

## యూరియ ను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.

*నాగారం జులై 19 ప్రభాత వార్త*

ఎరువుల షాపుల యజమానులు యూరియ ను ఆధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో ఫెర్టిలైజర్స్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్ స్టాఫ్ రిజిస్టర్ ని తనిఖీ చేశారు. ప్రస్తుతం జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు.యూరియ ను ఎం ఆర్ పి ధరలకు విక్రయించాలని సూచించారు.ఆయన వెంట వీడియో రమేష్ బాబు మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ ఎరువుల షాప్ ల డీలర్లు ఉపేంద్ర మల్లయ్య తదితరులు ఉన్నారు.

## రేషన్ కార్డులు పంపిణీ

*తిరుమలగిరి జులై 19 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రం లోని పాత గ్రామంలో నూతనంగా అప్లై చేసుకున్న నూతన రేషన్ కార్డులను శనివారం నాడు తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సూజు చామంతి నరేష్ లు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక నిరుపేదకు రేషన్ కార్డు ఇచ్చి సన్నబియ్యం అందిస్తున్నారు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్యారెంటీలను అమలు చేస్తూ ప్రతి పేదవానికి కడుపునిండా అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో సన్నబియ్యం ఇవ్వడంతో పాటు ప్రతి అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డు ఇచ్చే అవకాశం కల్పిస్తుందన్నారు గతంలో కొత్తగా పెళ్లయిన వారికి రేషన్ కార్డులో పేరును యాడ్ చేయాలంటే గత ప్రభుత్వ హాయంలో లేకపోయదని ఆమె అన్నారు కానీ పేద ప్రజల ఆకలిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం వెనువెంటనే పాత రేషన్ కార్డులో కొత్త పేర్లు యాడ్ చేసే అవకాశం తో పాటు నూతన రేషన్ కార్డులను ఇస్తుందన్నారు ఈ అవకాశాన్ని అర్హులైన పేదలందరూ వినియోగించుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆఫీస్ డిప్యూటీ తాసిల్దార్ జానీ మమ్మద్ రేషన్ డీలర్లు రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## దాతృత్వం చాటుకున్న కొమ్ము సోమన్న గారు

*తిరుమలగిరి జులై 19 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన అతి నిరుపేద కుటుంబా నికి బండారి సోమక్క మరణించడం జరిగినది అట్టి మరణ వార్త తెలుసుకున్న సామాజిక కార్యకర్త గుండెపురి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము సోమన్న వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గుండెపురి మాజీ సర్పంచ్ కొమ్ము బిక్షం గుండెపురి మాజీ ఎంపీటీసీ సువర్ణ సైదులు గుండెపురి మాజీ టిఆర్ఎస్ అధ్యక్షులు కొమ్ము ఎల్లయ్య అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు బండారు లాలు ఉపాధ్యక్షులు కొమ్ము రమేష్ పెద్ద మేస్త్రి ఎల్లయ్య బండారి రామ్మూర్తి బండారి మదర్ బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్కు రెండు రోజులు సెలవు.

*తిరుమలగిరి జులై 19 ప్రభాతవార్త.*

సమస్త రైతు సోదరులకు వ్యాపారస్తులకు గుమస్తాలకు మరియు కార్మికులకు తెలియజేయు విషయం 20 నా ఆదివారము వారాంతపు సెలవు మరియు 21న అనగా సోమవారము రోజున బోనాలు పండుగ సందర్భముగా మార్కెట్ యార్డుకు మరియు కార్యాలయంకు సెలవు ప్రకటించడమైనదని మార్కెట్ కార్యదర్శి సురేష్ ఒక ప్రకటనలు తెలిపారు కావున ఇట్టి సెలవు రోజులలో మార్కెట్ గేటు తీయబడదు. కనుక ఇట్టి విషయాన్ని రైతు సోదరులు గమనించి మార్కెట్ కు ఎలాంటి సరుకులు తీసుకురాకూడదు. ఆయన తెలిపారు మరల తిరిగి 22న అనగా మంగళవారము రోజున ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు మాత్రమే మార్కెట్ యార్డ్ లోనికి సరుకులను అనుమతించి క్రయ విక్రయాలు జరుపబడును. కావున కమిషన్ దారులు అందరూ తమ తమ రైతులకు ఫోన్ ద్వారా సమాచారం అందించగలరు. కోరుతున్నాము.

## విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే మందుల సామేలు

*మద్దిరాల /జులై 19:ప్రభాత వార్త:*

విద్య బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో 12 లక్షల రూపాయలతో మంజూరైన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని రైతులకు రైతు భరోసా రైతు రుణమాఫీ మహిళలకు మహాలక్ష్మి ౖ సబ్సిడీపై గ్యాస్ మహిళలకు వడ్డీ లేని రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ సరఫరా చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం మేనని రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని గత పది సంవత్సరాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల పవిల మల్లు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిపాల సుమతి వెంకన్న సుధాకర్ రెడ్డి వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి చామకూరి శ్రీనివాస్ తాళ్లపల్లి సురేష్ కొమ్ము వెంకన్న కొమ్ము అంజయ్య సీతారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

*ఆత్మకూరు(ఎం), జులై 19 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ, శివాజీ యువజన మండలి అధ్యక్షులు, కార్యదర్శులు దొంతరబోయిన మురళి కృష్ణ, యాస మహేందర్ రెడ్డి, మజ్జిగ నరేష్, తొండల అనిల్ గౌడ్ లను శనివారం హైస్కూల్ ఆవరణలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నేతాజీ, శివాజీ యువజన మండలి సభ్యులు గ్రామంలో యువకులకు ఆదర్శప్రాయంగా ఉంటూ పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, మేకపోతుల స్వామి, సభ్యులు ఆరే వెంకన్న, తవిటి మచ్చగిరి, మజ్జిగ లెనిన్, మాజీ నేతాజీ అధ్యక్షులు దొంతర బోయిన భాస్కర్, పోతగాని మల్లేష్,శివాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, నేతాజీ, శివాజీ యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



## కన్నెపల్లి పంప్‌హౌజ్ ద్వారా రైతాంగానికి గోదావరి జలాలు అందించాలి.

*సూర్యాపేట జులై 19 ప్రభాతవార్త:*

బతుకు పోరాటం చేస్తున్న రైతులపై యుద్ధం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రైతాంగానికి క్షమాపణలు చెప్పి కన్నెపల్లి పంప్‌హౌజ్ ద్వారా గోదావరి జలాలు అందించాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలోని మూసీ ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువ ద్వారా రైతులకు సాగు నీరు విడుదల చేసి మీడియాతో మాట్లాడారు. మార్పు పేరుతో అబద్ధపు హామీలు ఇచ్చి అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి తెచ్చుకున్నారన్నారు. రైతాంగానికి నీళ్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి సీఎం రేవంత్ రెడ్డి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు లేదన్నారు. వారిద్దరికీ నీటి పారుదల రంగంపై జ్ఞానం లేదన్నారు. ఉత్త మాటలో చెత్త మాటలో చెప్పడం లేదని, తన మాటలు అబద్ధమని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు. అక్రమ డబ్బు సంపాదనపై ఉన్న దృష్టి రైతాంగంపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేసిన తప్పు ఒప్పుకొని కన్నెపల్లి పంప్ హౌజ్ ద్వారా తెలంగాణ ప్రజలకు నీరు అందించాలన్నారు. దీంతో మిడ్ మానేరు, మల్లన్న సాగర్ ద్వారా బస్వాపుర్, గంధమల్ల, ఎస్సారెస్పీ ద్వారా ఉమ్మడి నిజామాబాద్, మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు సంవృద్ధిగా నీరు అందుతాయన్నారు. కన్నెపల్లిలో బటన్ నొక్కితో నాలుగు రోజుల్లో పెన్‌పహాడ్ రావి చెరువుకు నీళ్ల అందించే అవకాశం ఉందన్నారు. చంద్రబాబు బనకచర్ల అనుమతులు రావడం కోసమే కాళేశ్వరాన్ని ఎండబెడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ఎండిపోవడంతో దిగువ స్థాయి కాంగ్రెస్ నాయకులు అక్రమ ఇసుక రవాణాకు తెగబడ్డారన్నారు. మూసీ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన సోలిపేట, రత్నపురం, రామారం, యర్కారం గ్రామాలకు సైతం గోదావరి జలాలతోనే పంటలు పండాల్సి ఉందన్నారు.



## అభివృద్ధి పథకాలే బిజెపికి శ్రీరామరక్ష

సూర్యాపేట టౌన్, జూలై 19, ప్రభాతవార్త

;దేశాన్ని అగ్ర స్థానంలో నిలిపేందుకు కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న విధి విధానాలు, ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు బిజేపికి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్సీ చిన్నామైల్ అంజిరెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని బిజేపి కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్‌షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన, హర్ ఘర్ జల్ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రజల మద్దతు పొందాలని సూచించారు. జిల్లాలో మరిన్ని పంచాయతీలు, ఎంపిటీసి, జడ్‌పిటీసిలు గెలుపొందేందుకు బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో ఎన్నికల నిర్వహణ, ఓటర్ల విశ్లేషణ, ప్రచార వ్యూహాలు, బూత్ స్థాయి సమన్వయం, సోషల్ మీడియా వినియోగం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా ప్రభారీ గోలి



మధుసూదన్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, జిల్లా కన్వీనర్ కడియం రామచంద్రయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బా బాగ్యారెడ్డి, .జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు ధారావత్ సంతోష్ నాయక్, చలమల నరసింహ, కుక్కడపు వెంకటేశ్వర్లు, జిల్లాలోని రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీతి వంతమైన సేవలు అందించాలి

మిర్యాలగూడ. జూలై 19 ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కి వచ్చే రైతులకు మార్కెట్ ఉద్యోగులు. సిబ్బంది నీతి వంతమైన సేవలు అందించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మార్కెట్ యార్డ్ లో పనిచేస్తున్న దడవాయి, హమాలి కార్మికులు. కూలీలకు కొత్త యూనిఫామ్ లు అందజేసి మాట్లాడారు. మార్కెట్ కమిటీ కి వచ్చిన రైతులకు సకాలంలో వారి ధాన్యాన్ని కాంట వేసి వారిని ఇబ్బంది పెట్టకుండా. ఎక్కువ ఛార్జీలు వసూలు చేయకుండా సంతోషంగా పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఇ. వెంకటేశం, అసిస్టెంట్ సెక్రెటరీ బాల్ శెట్టి మధుబాబు గౌడ్ సూపర్వైజర్లు శ్రీహరి, శ్రీకాంత్,సుజాత, అరుణ్.ఉమా, సిబ్బంది చెన్నా నాయక్, పురం రవి. నాగార్జున చారి తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్స్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### రైతుల పట్ల కమిట్‌మెంట్‌తో పని చేయాలి

### రిజర్వాయర్ పనులను తనిఖీ చేసిన కోమటిరెడ్డి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 19

బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌లో పూర్తి నీటిమట్టాన్ని నింపేలా చూడడంతో పాటు లెఫ్ట్,రైట్,మెయిన్ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రభుత్వం అనుకున్న విధంగా త్రాగు , సాగు నీరందించాలని అధికారులను ఆదేశించారు రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.శనివారం ఆయన బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు రిజర్వాయర్ నింపడానికి స్పష్టమైన సూచనలు చేసి పలు ఆదేశాలనిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలపల్లి చెరువును 10 రోజుల్లో నింపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఫీడర్ చానల్ తవ్వకాలకు తక్షణమే ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని సూచించారు.భూసేకరణ పరిహారం రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఆర్డీవో,అడిషనల్ కలెక్టర్‌లకు ఫోన్‌లో ఆదేశాలిచ్చారు.ఇప్పటివరకు 15,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఏర్పాట్లైనాయని,లక్ష ఎకరాల లక్ష్యం సాధించడమే ధృఢ సంకల్పంగా పని



చేస్తున్నామని అన్నారు.ప్రణాళికాబద్ధంగా పని చేస్తూ సకాలంలో పనులు పూర్తి చేసిన సందర్భంగా ఇరిగేషన్ అధికారులను ఆయన అభినందించారు.ప్రతి ఒక్కరూ రైతుల పట్ల కమిట్మెంట్ తో పనిచేయాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, బండ సాగర్ రెడ్డి,దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వడ్డె భూపాల్ రెడ్డి,పాశం శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ,స్థానిక నాయ కులు,క ార్యకర్తలు ,గ్రామస్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 19



మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన అలుగుబెల్లి ఉపేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నార్కట్పల్లి పట్టణంలో నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాధలకు అభాగ్యులకు నిత్యంత చేస్తున్న అన్నదానం కార్యక్రమంలో భాగంగా ఉపేందర్ రెడ్డి అభిమానుడు పర్వతం వేణు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ ఉపేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ,అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.కార్యక్రమంలో నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ధైద నాగరాజు, మిరియాల సైదులు,వినయ్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారం

### అమాయకులే లక్ష్యంగా దోచుకుంటున్న వ్యాపారులు

### బట్టల వ్యాపారం ముసుగులో ఫైనాన్స్‌కార్యకలాపాలు

### తనఖాగా ఇండ్లు,పొలాలు రిజిస్ట్రేషన్లు

### ఆర్థికంగా చితికిపోతున్న అమాయక ప్రజలు

చింతపల్లి,19జూలై,ప్రభాతవార్త:

కొన్ని రోజులుగా చింతపల్లి మండలంలో వడ్డీ వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది.అమాయక సామాన్య ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వారి బలహీనతలే పెట్టుబడిగా కోట్ల రూపాయల్లో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తూ అక్రమంగా అధిక వడ్డీలు వసూలు చేస్తూ సొమ్ముచేసుకుంటూ పేదల నడ్డివిరుస్తున్నారు.వేరేదారిలేక చాలామంది తమ అవసరాలకోసం తప్పనిసరి పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.ఇదే అదునుగాభావించి అక్రమవ్యాపారులు అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారు.మాల్ పట్టణంలోని వెంకటేశ్వర నగర్‌కు చెందిన ఒక బట్టల వ్యాపారి పేరుకు బయట బట్టల షాపు బోర్డు ఏర్పాటు చేసుకుని లోపల మాత్రం ఫక్తు ఫైనాన్స్‌వ్యాపారం చేస్తూ ఈ అధికవడ్డీ వ్యాపారంలో ఆరితేరాడని అంటున్నారు.ఇక్కడ



లక్షకు పది పర్సంటేజ్ కమీషన్,5రూపాయల వడ్డీ,నెలలో వడ్డీ చెల్లించకుంటే వడ్డీకి చక్రవడ్డీ ,6 నెలల గడువుపెట్టి అప్పటికీ చెల్లించకుంటే మళ్లీ వడ్డీలో 10శాతం కమీషన్ గుంజుతూ ప్రజల రక్తాన్ని జలగలా పీల్చిపిప్పి చేస్తున్నారని వినికిడి.ప్రజలదగ్గరనుండి తనఖాగా ఇండ్లు,పంట పొలాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని అడిగినంత అధిక వడ్డీ ఇవ్వకుంటే తనఖా పెట్టుకొన్నవి రావని భయపెట్టి పెద్దమొత్తంలో వడ్డీ వసూలు చేస్తూ అమాయకుల నడ్డివిరుస్తున్నారని అందరికీ తెలిసినా ఎవరూ కిమ్మనకుండా ఉంటున్నారు. అయితే ఈ అధిక వడ్డీ వ్యాపారులు గతంలో కేవలం

పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉండేవారు.ఇప్పుడు ఫైనాన్స్ వ్యాపారం పేరుతో గ్రామాలకు విస్తరించారు. రోజువారి కూలీలు,చిరు వ్యాపారులను ఎంచుకుని తమ వడ్డీ వ్యాపారాన్ని మూడుపువ్వులు ఆరుకాయలుగా మారుచుకుంటున్నారు .ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం.

రిజిస్ట్రేషన్‌తో ఫైనాన్స్‌వ్యాపారం:

మాల్ పట్టన కేంద్రంలతో కొందరు పనులులేక అప్పులు తీర్చడానికి,కొందరు కుటుంబ పోషణకోసం మరి కొందరు తమ వ్యాపార నిర్వహణకు సకాలంలో అప్పులు దొరక్క వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.ఇదే అదునుగా భావించిన వ్యాపారులు వారి వద్దఉన్న ఆస్థి పత్రాలను రిజిస్ట్రేషన్ చేయించుకుని అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ ఫైనాన్స్ వ్యాపారం పేరుతో అమాయకులను అక్రమంగా దోచుకుంటున్నారు.దీంతో వారు మరింతగా ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుని వడ్డీ వ్యాపారుల చేతుల్లో నలిగిపోతున్నారు. ప్రస్తుతం గుట్ట చప్పుడు కాకుండా చాపకింద నీరులా ఈ దందా కొనసాగుతోంది. పట్టణాలు,గ్రామాల్లో ఫైనాన్స్ వ్యాపారులు యదేచ్ఛగా వ్యాపారం నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎవరూ పట్టించుకోకపోతే అవసరాలకు తెచ్చుకున్న అప్పుకు నెలల తరబడి వడ్డీలు చెల్లించలేక రిజిస్ట్రేషన్ చేసిన అస్తులు పోతాయేమోనని బాధితులు లోలోన భయభ్రాంతులకు గురవుతూ దిక్కుతోచని స్థితిలో కొందరు ఆత్మహత్యలకు కూడా సిద్ధమవుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలమీదకు తెస్తున్న ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## చిరకాల కలను నెవేర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 19



ఆ గ్రామ రైతుల చిరకాల నెరవేర్చిన నకిరేకల్ శాసన సభ్యులు వుముల వీరేశంకు రైతులు, గ్రామ ప్రజలు జయ జయ ధ్వానాలు చేస్తూ కృతజ్ఞతలు తెలుపుత్రున్నారు.చాలా కాలంగా భూగర్భ జలాలు ఎండిపోవడం, కరువు కాలంలో నీరు లేక నిమ్మ తోటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు మండలంలోని గోపలాయిపల్లి గ్రామ రైతులు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశంకు గ్రామ రైతులు, ప్రజలు తమ గ్రామంలో నెలకొన్న నీటి కరువు పరిస్థితిని వివరించి ఉదయ సముద్రం ప్రాజెక్టు కాలువను తమ ఊరి నుండి వెళ్ళే మార్గంలో చెరువులో కలిసే విధంగా చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో సంప్రదించి వెంటనే పనులు ప్రారంభింపజేసి ఊర్లో ఉన్న కుంటలోకి కాలువలు తొలగించి బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు నీటిని గోపలాయపల్లి వాసులకు అందజేసే పనులను పూర్తిచేసి రైతుల కలను నెరవేర్చినందుకు గ్రామమంతా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఎమ్మెల్యేను కలిసి పరిస్థితిని వివరించిన యువ నాయకులు మచ్చ వేణు,కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ బెల్లి గణేష్,గ్రామ రైతులు, పెద్దలు,యువజన సంఘం నాయకులు అడగ్గానే సమస్యలను పరిష్కరించేసి భూగర్భజలాలు పెరగడంతో పాటు వ్యవసాయ అవసరాలు తీర్చేందుకు తోడ్పడిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యలో సాంకేతిక విజ్ఞానం పెరిగింది

### మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త*

ఆధునిక విద్యలో సాంకేతిక విజ్ఞానం పాత్ర పెరిగిందని విద్యార్థులు ఆ దిశగా అవగాహన పెంచుకొని రాణించాలని మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం చైతన్య టెక్నో స్కూల్‌లో ఇటీవల నాసా స్పేస్ కాంటెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావుతోకలిసి అభినందించారు. ఫిజిక్స్ సబ్జెక్ట్‌లో భాగంగా ఒక ప్రాజెక్ట్‌ను తయారుచేసి జాతీయ స్థాయిలో రెండవస్థానం సంపాదించడం అభినందీయమ న్నారు. ప్రాజెక్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు శ్రీమహేశ్వరి, మోక్షిత, యశ్వంత్, మనోజ్‌సాయి, నిఖిలేష్‌గౌడ్‌లను జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందించి అభినందించారు. అలాగే గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటా రు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు



నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మెరిగ అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు ప్రియాంక, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సతీష్, నాగేంద్రబాబు, చంద్రయ్య పాల్గొన్నారు.

# మొక్కలను శ్రద్ధగా పెంచాలి



*మేళ్లచెరువు జూలై 19 ప్రభాతవార్త*

మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏపివో కన్నెకంటిశైలజ మాట్లాడుతూ మొక్కలను శ్రద్ధగా నాటాలని, శ్రద్ధగా పెంచాలని గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి బండి రా మకృష్ణ, ప్రధానోపాధ్యాయులు రమేష్, కృష్ణవేణి, నాగిరెడ్డి, నర్సయ్యతోపాటు గ్రామపంచాయితీ, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపెద్దలు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల సంబరాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని చైతన్య టెక్నో స్కూల్, పెరల్ ఇన్‌ఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాలల్లో ముందస్తు బోనాల పండుగ ఉత్సవాలు, సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతిలో భాగమైన బోనాలతో, పోతురాజుల వేషాలతో రంగురంగుల చీరెలతో అలంకరించుకొని అలరించారు. ప్రిన్సిపాల్స్ పోసాని వెంకటరమణారావు, మురుగన్, స్పెషల్ ఆఫీసర్ డి.సి.ప్రకాశ్‌లు



మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని అన్నారు. పండుగ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను విద్యార్థులు ప్రత్యేకంగా ప్రదర్శించడం ఎంతో అభినందనీయమని అలాగే



విద్యలో రాణించి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు సంధ్య, మమత, నందిని, శ్రీకళ, లక్ష్మి, నాగకన్య, హైవ ా వ తి , అరుణకుమారి, అనూష, వందన, ఝాన్సీ, కృష్ణకువ ారి, నాగరాజు, ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటింటికి మొక్కలు పంపిణీ



*మేళ్లచెరువు జూలై 19 ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రగట్టుతండా గ్రామంలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఇంటికి మూడు మొక్కల చొప్పున ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలను గ్రామ ప్రజలంతా శ్రద్ధగా నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి షేక్‌మోసిన్, భూక్య సైదా, దారావత్ సేనాతోపాటు గ్రామపెద్దలు, ప్రజలు, గ్రామపంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# మెకానిక్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త*

ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన రెబ్బ కృష్ణ కుటుంబానికి ఆటోమోబైల్స్ మెకానికల్ యూనియన్ నాయకులు ఆయన కుమార్తె పేరు మీద రూ.50 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రాలను కుటుంబ సభ్యులకు శనివారం ఆయన నివాసగృహంలో అందించారు. ఈ సందర్భంగా పలు వురు నాయకులు మాట్లాడుతూ యూనియన్ తరపున సంఘ సభ్యులకు ఆర్థికంగా చేయూతనందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి అని ల్‌కుమార్, పచ్చిపాల ఉపేందర్, వెంకన్న, రాంబాబు, లక్ష్మినారాయణ, నరేష్, నర్సింహారావు, శ్రీను, రాము, జానకిరామ్, శ్రీ ను తదితరులు పాల్గొన్నారు.

# బాలరాజు కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణం తిలక్‌నగర్‌కు చెందిన బ్యాండ్ మేళం మేస్త్రి కొమ్ము బాలరాజు అనారోగ్యంతో మృతి చెందగా తోటి మిత్రులంతా కలిసి రూ.5 వేల ఆర్థిక సహాయం, 100 కేజీల బియ్యంను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజా, రంగా, గురవయ్య, శ్రీను, కుడితొట్టి నాగార్జున, నజీర్, రహీం, గంటెల సృజన, కోలపూడి యోహాన్, దగ్గుపాటి బాబూరావు, డేవిడ్, కన్నయ్య, వీరభద్రం, మధు, కమల, అఖిల్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల బారి నుండి రక్షించేందుకు కాటమయ్య రక్ష కిట్లు.



*మఠంపల్లి జులై 19 ప్రభాతవార్త:*

గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కేటప్పుడు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్ష కిట్లు ఎంతో దోహదపడతాయని హుజూర్నగర్ ఎక్సైజ్ ఎస్సై జగన్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద గౌడ సోదరులకు కాటమయ్య రక్షకిట్లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు అనునిత్యం ప్రమాదాల బారిన పడి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఉద్దేశంతో ప్రభుత్వం గీత కార్మికులను ప్రమాదాల బారి నుండి రక్షి ంచేందుకు కాటమయ్య రక్షా కిట్లను తీసుకురావడం జరిగిందని వీటి ద్వారా ప్రమాదవశాత్తు గీత కార్మికుడు చెట్టు నుండి కిందకు జారిన ఎటువంటి ప్రమాదం జరగదన్నారు. కాటమయ్య రక్షా కిట్లను ప్రతి ఒక్క గీత కార్మికుడు తప్పకుండా ఉపయోగించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్క గీత కార్మికుడికి పెన్షన్ అందేలా చేస్తామని గుర్తింపు కార్డులను అందజేస్తామని ప్రమాదాల బారిన పడినప్పుడు ఎక్రేసిషియా అందేలా తమ వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షుడు వల్లపు దాసు జోష్ గౌడ్ కంఠమహేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ మహేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి కాసాని ఎల్లయ్య గౌడ్ వల్లపు దాస్ హనుమంతు గౌడ్ నరసయ్య గౌడ్ సైదులు గౌడ్ లక్ష్మీ ్మినారాయణ గౌడ్ నరేష్ గౌడ్ తేజ గౌడ్ ఎక్సైజ్ సిబ్బంది నాగరాజు రవి గోపిరెడ్డి ఉన్నారు

# తుర్కపల్లిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

*తుర్క పల్లి, జూలై 19 ప్రభాత వార్త*

తుర్కపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి శైలజ కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



*కోదాడ, జులై 19, ప్రభాతవార్త :*

మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య కోరారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం, తమకు జరుగుతున్న అన్యాయాలపై చట్టాలను రక్షణగా ఉపయోగించుకోవాలన్నారు. మహిళలు గృహహింస కు గురైతే కోర్టులో కేసు వేసుకోవచ్చన్నారు. గృహహింస కేసులో మహిళలకు షెల్టర్, నష్టపరిహారం, భరణం, స్త్రీ ధనం తిరిగి ఇవ్వడం కోసం చట్టం పని చేస్తుందన్నారు. మొదటి అదనపు జడ్జి ఎం డీ. ఉమర్ మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థ బలమైనదని, దాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. వివాహాలు ,కుటుంబం, సంసారాల్లో మూడవ వ్యక్తి ప్రమేయం వలన గొడవలు వస్తాయని, వాటి వలన కోర్టు వరకు రావాల్సి వస్తుందన్నారు. రెండవ అదనపు జడ్జి జకీయా సుల్తానా మాట్లాడుతూ గృహహింస చట్టంలో భాగంగా కుటుంబం నుండి వేరుగా వేరే ప్రాంతంలో నివసించే వారిపై కేసులు పెట్టడం తగదన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, గట్ల నర్సింహారావు, మంద వెంకటేశ్వర్లు, సామ నవీన్ కుమార్, కె.శరత్ కుమార్, ఆవుల మల్లిఖార్జున్, పారాలీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాక్షులను బెదిరించిన కేసులో నిందితులు అరెస్టు



*చింతలపాలెం, జులై 19, ప్రభాతవార్త :*

పోక్సో కేసులో పిర్యాదుని సాక్షులను బెదిరించిన ఘటనలో నిందితులను అరెస్టు చేసినట్లు చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు .2022 వ సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో రేబల్లె గ్రామానికి చెందిన నిందుతుడైన కొమ్మరబోయిన పవన్, అతని కుటుంబ సభ్యులు కొమ్మరబోయిన రాజు, కొమ్మరబోయిన సాయిలు లు ఆ కేసులో ఉన్న ఫిర్యాదిదారున్ని , సాక్షులను కోర్టులో తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పాలని బెదిరించడంతో బాదితులు వారిపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు . కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించిన పోలీసులు నిందుతులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించి నట్లు ఎస్సై సందీప్ రెడ్డి తెలిపారు . ఎవరైనా కేసులో ఉన్నటువంటి సాక్షులను , ఫిర్యాదుదారులను బెదిరిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై హెచ్చరించారు

## గట్టుప్పల్ ఎస్సైకి ఘన వీడ్కోలు - నూతన ఎస్సైకి నాయకుల స్వాగతం



*గట్టుపల్, ప్రభాతవార్త - జూలై 19:*

గట్టుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సంజీవ్ రెడ్డికి స్థానిక నాయకులు హార్దిక స్వాగతం పలికారు. ముఖ్యంగా సీపీఎం నాయకులు కర్నాటి సుధాకర్, బిపిఎల్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ మరింత సహకారంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అదే సందర్భంలో, గతంలో గట్టుప్పల్ ఎస్సైగా విధులు నిర్వర్తించిన గుత్తా వెంకట్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, స్థానిక నాయకులు ఆయనకు శాలువా కప్పి, కృతజ్ఞతలు తెలిపారు."మీ సేవలు గట్టుప్పల్ మండల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి," అని సభలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఛలో గన్ పార్క్ విజయవంతం చేయాలి



*మంథని ప్రభాతవార్త*

ఛలో గన్ పార్క్ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి శనివారం పిలుపునిచ్చారు. ప్రతి ఉద్యమకారున్ని గుర్తించడానికి ఒక ప్రత్యేకమైన కమిటీ వేయాలని, ఉద్యమకారునికి 250 గజాల స్థలం ఇవ్వాలని, పెన్షన్స్ సౌకర్యం, ఉచిత రైల్వే, బస్సు సౌకర్యం, 100 కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. సమస్యల సాధనకై ఈనెల 22న చేపట్టే ఛలో గన్ పార్క్ ఉద్యమకారుల యాత్రను చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, అసెంబ్లీ కన్వీనర్ బత్తుల శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, రామగిరి మండల అధ్యక్షులు శ్రీనివాసచారి, కమాన్పూర్ మండల అధ్యక్షులు దాసరి రామస్వామి, ఆర్.ఎం.పి డాక్టర్ శ్రీనివాస్, బొంకూరి పోచం, నాగుల కృష్ణ, రాజేశ్వరి. రాజ్యలక్ష్మి త్ర,

## మొక్కలను శ్రద్ధగా పెంచాలి



*మేళ్లచెరువు జూలై 19 ప్రభాతవార్త*

మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏపివో కన్నెకంటిశైలజ మాట్లాడుతూ మొక్కలను శ్రద్ధగా నాటాలని, శ్రద్ధగా పెంచాలని గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి బండి రా మకృష్ణ,ప్రధానోపాధ్యాయులు రమేష్,కృష్ణవేణి, నాగిరెడ్డి, నర్సయ్యతోపాటు గ్రామపంచాయితీ, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపెద్దలు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కలు పంపిణీ



*మేళ్లచెరువు జూలై 19 ప్రభాతవార్త*

మండలంలోని ఎర్రగట్టుతండా గ్రామంలో శనివారం వన మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఇంటికి మూడు మొక్కల చొప్పున ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలను గ్రామ ప్రజలంతా శ్రద్ధగా నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో గ్రామ కార్యదర్శి షేక్‌మోసిన్,భూక్య సైదా, దారావత్ సేనాతోపాటు గ్రామపెద్దలు, ప్రజలు, గ్రామపంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



*కోదాడ, జులై 19, ప్రభాతవార్త :*

మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని కోదాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య కోరారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం, తమకు జరుగుతున్న అన్యాయాలపై చట్టాలను రక్షణగా ఉపయోగించుకోవాలన్నారు. మహిళలు గృహహింస కు గురైతే కోర్టులో కేసు వేసుకోవచ్చున్నారు. గృహహింస కేసులో మహిళలకు షెల్టర్,నష్టపరిహారం, భరణం,స్త్రీ ధనం తిరిగి ఇవ్వడం కోసం చట్టం పని చేస్తుందన్నారు. మొదటి అదనపు జడ్జి ఎం డీ. ఉమర్ మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థ బలమైనదని,దాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. వివాహాలు ,కుటుంబం, సంసారాల్లో మూడవ వ్యక్తి ప్రమేయం వలన గొడవలు వస్తాయని,వాటి వలన కోర్టు వరకు రావాల్సి వస్తుందన్నారు. రెండవ అదనపు జడ్జి జకీయా సుల్తానా మాట్లాడుతూ గృహహింస చట్టంలో భాగంగా కుటుంబం నుండి వేరుగా వేరే ప్రాంతంలో నివసించే వారిపై కేసులు పెట్టడం తగదన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు,గట్ల నర్సింహారావు, మంద వెంకటేశ్వర్లు,సామ నవీన్ కుమార్, కె.శరత్ కుమార్, ఆవుల మల్లిఖార్జున్, పారాలీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



*తల్లాడ, జులై 19, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రమైన తల్లాడలో శనివారం కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ప్రజల మద్దతు పొందుతున్న రేవంత్ రెడ్డి పై కేటీఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలో అనేక బృహత్తర పథకాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, గుర్రం శ్రీనివాసరావు, గోవిందు శ్రీను, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, గణేశుల రవి, కృష్ణారావు, వారాల అజయ్, జమాల్, భూక్యా అంజయ్య, గంటల వెంకటాచారి, మొక్కా బసవయ్య, అమర్లపూడి చింటు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా ఉన్న దారికి మరమ్మత్తులు



*తల్లాడ, జులై 19, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గూడూరు రోడ్ నుండి వాగులోకి వెళ్ళే దారిలో బాగా చెత్త, కంప బాగా పెరిగి కనీసం నడవడానికి కూడా దారి లేకుండా రైతులు వెళ్ళటానికి, బట్టలు ఉతకడానికి వెళ్ళే వారికి బాగా ఇబ్బంది అవుతున్న తరుణంలో గ్రామ పెద్ద కళ్యాణపు వెంకటయ్య దృష్టికి పోవడంతో శనివారం పది ట్రక్కుల మట్టి తోలించి, ట్రాక్టర్‌ను పిలిపించి సమస్యను వెంటనే పరిష్కరించారు. గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, కపీర్, వీరభద్రం పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో ఆషాఢ బోనాల సంబరాలు



*మంథని రూరల్ ప్రభాతవార్త*

తెలంగాణ బో నాల సందర్భంగా ముందస్తుగా కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోనమెత్తారు.ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమెత్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఈ శోభయాత్ర సాగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమోళి గౌడ్ మాట్లాడుతూ మన యొక్క తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్యత అని ఇలాంటి కార్యక్రమము మంతిని పట్టణంలో నిర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వానలు బాగా కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షి ంచారు. మంథని డివిజన్లోనే ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు. అనంతరము రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యా ర్థు లు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాకతీ య పాఠశాల డైరెక్టర్లు కిరణ్ రెడ్డి, రవి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.